Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

Catering
హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహాగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 188 విశాఖపట్నం, 08 మే 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఏపీలో ఉద్యోగుల ఓటుకు నోటు వ్యవహారంపై ఈసీ ఆగ్రహం

ఏపీలో ఎన్నికల పోలింగ్ కు మరో ఆరు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. ఇప్పటికే రాష్ట్రంలో హోం ఓటింగ్ పూర్తి కాగా.. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగుల ఓటింగ్ కొనసాగుతోంది. అయితే ఇందులో ఉద్యోగులు చాలా చోట్ల ఓటుకు నోటు తీసుకుంటున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. దీనిపై రాజకీయ పార్టీల్లోనూ తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఉద్యోగుల ఓటుకు నోటు వ్యవహారంపై ఈసీ మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఏపీలో చాలా మంది ఉద్యోగులు ఓటుకు నోటు తీసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా ఇవాళ తెలిపారు. ఇది చాలా దారుణం అన్నారు. పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేసేందుకు 3.2 లక్షల మంది ఉద్యోగులకు అనుమతి ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. హోం ఓటింగ్ కు 28 వేల మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.

అత్యవసర సర్వీసులు కింద 31,000 మందికి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. పోలీసులు 40 వేలు కూడా కలుపుకుంటే 4.3 లక్షల మంది ఇలా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేస్తున్నట్లు మీనా పేర్కొన్నారు.

ఇందులో 3 లక్షల 3 వేల మంది ఇప్పటివరకూ ఓటు వేశారని ఎన్నికల ప్రధానాధికారి తెలిపారు. పలు కారణాల తో ఓటు వేయలేని వారి కోసం ఈ రోజు,రేపు మరో అవకాశం ఇచ్చామన్నారు. ఓటు వేయలేకపోయిన ఉద్యోగులు వారు సొంత నియోజకవర్గానికి వెళ్లి పోస్టల్ ఓటు వేయవచ్చున్నవారు. అయితే పోస్టల్ బ్యాలెట్ వేసే వారికి నగదు పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదు

(మిగతా 2లో)

చందనోత్సవ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయండి: కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి (సింహాచలం) చందనోత్సవం కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమగు సౌకర్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన తన చాంబర్లో జివిఎంసి అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, ఇతర ఉన్నతాధికారులతో కలసి చందనోత్సవ కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్షా సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ మే 10వ తేదిన జరిగే శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాదిమంది భక్తులు వస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలుగకుండా అవసరమగు సౌకర్యాలను కల్పిస్తూ జివిఎంసి సేవలను అందించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు త్రాగునీరు, ఒ ఆర్ ఎస్ పాకెట్లు సమృద్ధిగా అందించుట, కొండ పైన, కొండ దిగువన పలు ప్రాంతాలలో మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేసి, వాటికి నిరంతరం నీరు అందించేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే

(మిగతా 2లో)

ఏపీ ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశ ప్రకటన విడుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజీవ్‌గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకెటీ) ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఏపీలోని నాలుగు ట్రిపుల్ ఐటీ కాలేజిల్లో ప్రవేశాలు కల్పించేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. ఆర్‌జీయూ కేటీ పరిధిలో ఉన్న నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ కళాశాలల్లో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. అర్హులైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మే 8 నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం అమవుతుంది. జూన్ 25 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం 3 ఫేజ్‌లలో కౌన్సెలింగ్ జరుగుతుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు తర్వాత కౌన్సెలింగ్‌కు ఏలుస్తారు. అధికారిక వెబ్‌సైట్ నుంచి కాల్ లెటర్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆయా తేదీల్లో కౌన్సెలింగ్‌కు హాజరుకావల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులకు రెండేళ్ల పీయూసీ, నాలుగేళ్ల బీటెక్ కోర్సుతో కలిపి మొత్తం ఆరేళ్ల కోర్సులో ప్రవేశాలు పొందుతారు.

(మిగతా 2లో)

ఏయూ ఈఈటీ 2024 పరీక్ష ఫలితాలు విడుదల

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వ విద్యాలయంలో ఇంజనీరింగ్ కోర్సుల్లో సెల్ఫ్‌సపోర్ట్ విధానంలో ప్రవేశాలకు నిర్వహించిన ఏయూ ఈఈటి 2024 ప్రవేశ పరీక్ష ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో ఫలితాల సీ.డిని విడుదల చేశారు. మే 5న రాష్ట్ర వ్యాప్తంగా 8 ప్రాంతీయ కేంద్రాల పరిధిలో 14 కేంద్రాలలో పరీక్షలను నిర్వహించారు.

(మిగతా 2లో)

పెంచిన మద్యం ధరల్లో జగన్, పెద్దిరెడ్డి వాటా ఎంత?: చంద్రబాబు

పుంగనూరు: పాపాల పెద్దిరెడ్డిని రాజకీయంగా భూ స్థాపితం చేస్తామని తెదేపా అధినేత చంద్రబాబు హెచ్చరించారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలను ప్రజలకు వివరించారు. పుంగనూరు ప్రజలకు ఇవాళే స్వాతంత్ర్యం వచ్చిందని వ్యాఖ్యానించారు.

''నల్లారి కుటుంబానికి ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. కిరణ్‌కుమార్‌రెడ్డికి, పాపాల పెద్దిరెడ్డికి అసలు పోలిక ఉందా? అతన్ని రాజకీయంగా భూ స్థాపితం చేసే వ్యక్తి చల్లా బాబు. కిరణ్ కుమార్‌రెడ్డి

(మిగతా 2లో)

హోం ఓటింగ్ ప్రక్రియ పక్కాగా జరగాలి : జేసీ అశోక్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం తూర్పు నియోజకవర్గంలో నేటి నుంచి జరగనున్న హోం ఓటింగ్ ప్రక్రియను పక్కాగా చేపట్టాలని విశాఖపట్నం తూర్పు శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సంబంధిత ఎన్నికల అధికారులను ఆదేశించారు. హోం ఓటింగుపై నోడల్ అధికారులు, హోం ఓటింగ్ బృందాలు, సెక్టార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోం ఓటింగ ప్రక్రియపై అధికారులు పూర్తిస్థాయి అవగాహనతో పక్కాగా చేపట్టాలని అన్నారు. విధుల్లో హోం ఓటింగ్ బృందాలు అనుసరించాల్సిన విధివిధానాలు, మార్గదర్శకాలపై దిశా నిర్దేశం చేశారు.ఈ ఓటింగులో వయోవృద్ధులు (85 సంవత్సరాలు పైబడినవారు), దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు వేయనున్నందున సహనంతో విధులను నిర్వహించాలని సూచించారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బృందాలు సమిష్టిగా కృషిచేయాలన్నారు. హోమ్ ఓటింగ్కు ఒక బాక్సు తీసుకువెళతారని, ఆ సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థుల తరపున ఏజెంట్లు ఉండేందుకు అవకాశం కూడా కల్పించినట్లు ఆయన వివరించారు. మంగళ, బుధవారాల్లో ఈ హోమ్ ఓటింగ్ జరుగుతుందని, అందుబాటులో

(మిగతా 2లో)

నేను ముస్లింలకు, ఇస్లాంకు వ్యతిరేకం కాదు

ముస్లిం వ్యతిరేకులని తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని... కానీ తాను ఇస్లాంకు, ముస్లింలను వ్యతిరేకించనని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఓ జాతీయ మీడియా ఛానల్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... ఎవరినీ వ్యతిరేకించడం తమ విధానం కాదన్నారు. నెహ్రూ కాలం నుంచే ఇలాంటి

(మిగతా 2లో)



సందట్లో సడేమియాలు-2

(విశాఖ సమాచారమ్):

ఎన్నికల పేరు చెప్పి సొమ్ము వసూలు చేసే విధానాలు అభ్యర్థులకు నవ్వు తెప్పిస్తున్నాయి. ఒక మంత్రిగారి ఇంటికి ఒక ప్రాతినేయ బృందం వెళ్లింది. జిల్లా మొత్తంలో తమ పత్రికల సమూహానికి ఎదురులేదని తాము ఏది రాసినా లక్షమందికి పైగా చదువుతారని, తమ బృందంలో సభ్యులు 1400 మంది వరకు ఉన్నారని, కాబట్టి తమ సేవలను తగినరుసుము చెల్లించి వినియోగించుకోవాలని సదరు పత్రికల యజమానుల సంఘం మంత్రిగారికి విన్నవిస్తే ఆయన పేలవంగా ఒక నవ్వు నవ్వారు. కనీసం 1400 టిష్టినా మీ నుండి మాకు లభిస్తాయా అని అమాయకంగా అడిగారు. మరికొన్ని చోట్ల వార్తా సంస్థల పేరుతో కొంతమంది వసూళ్లు మొదలు పెట్టారు. మీ ప్రచారం గోరంత ఉంటే దానిని కొండంతలుగా చేస్తామని, తమ వార్తా సంస్థ ద్వారా పంపే వార్తలను దేశంలో వేలాది మీడియా యాజమాన్యాలు వినియోగించుకుంటాయని, తాము ఏది రాసినా సదరు పత్రికలు వెంటవెంటనే ఆనందంగా ప్రచురించేస్తాయని పిట్టల దొరల కంటే పెద్ద ఎత్తున వివరిస్తున్నారు. ఎవరు ఎంత చెప్పినా ఉట్టి చేతులతో వారిని పంపలేని దుస్థితిలో అభ్యర్థులు ఉన్నారు. వెయ్యి రూపాయలు మొదలుకొని 50వేల వరకు ఇలాంటి వారికి

లభిస్తుండడం అదృష్టమేమరి. ఇక గ్రామీణ ప్రాంతాలలో పెద్ద, చిన్న పత్రికలు, పెద్ద, చిన్న టీవీలకు సంబంధించిన ప్రతినిధుల సంఖ్య కూడా భారీగానే ఉంది. ఎవరు ఏ టీవీ ఛానల్ లోగో పట్టుకొని తిరుగుతున్నారో గుర్తించగలిగే స్థితిలో ప్రజలు లేరు. నగరంలో కూడా ప్రతీ చిన్న కార్యక్రమానికి పేరుగాంచిన టీవీల ప్రతినిధులు కెమేరాలు పట్టుకొని వెళుతూ ఉంటారు. వారు వెళ్లే కార్యక్రమం ఎన్ని జన్మలెత్తినా సదరు టీవీలో ప్రసారం కాదని వారికి తెలుసు. కానీ అక్కడ రాలిపడే రూపాయల కోసం వీరు సిగ్గులేకుండా ప్రయత్నిస్తూనే ఉంటారు. కొన్నిచోట్ల వీరికి అవమానాలు జరిగిన సంఘటనలు కూడా లేకపోలేదు. ఇప్పుడు గ్రామీణ నియోజకవర్గాలలో గొట్టం బాబుల హడావుడి చాలా ఎక్కువగా ఉంది. సీరియస్‌గా ప్రతీ ప్రెస్‌మీట్‌కు వీరు హాజరై తమ కాడగొట్టాన్ని అక్కడ పడుకోబెడతారు. అందులోంచి ఎటువంటి రికార్డింగ్ జరుగదు. పైగా వీరి చేతిలో యాండ్రాయిడ్ ఫోను మాత్రమే ఉంటుంది.యాండ్రాయిడ్ ఫోనుకు, గొట్టానికి ఎలా లింకు కలుపుతారో ఎవరికీ తెలియదు. తమ టీవీ ఎక్కడ ప్రసారం అవుతుందని అడిగితే యూ ట్యూబ్‌లో లక్షలాది మంది నిద్రాహారాలు మాని తమ వీడియోలే చూస్తూ ఉంటారని, ఈ ప్రెస్‌మీట్ చూసిన ప్రతీ ఒక్కరూ సదరు అభ్యర్థికే ఖచ్చితంగా ఓటు వేస్తారని తమ ప్రభావం అంత బలంగా ఉంటుందని వీరు నమ్మబలుకుతున్నారు. వీరు చెప్పే మాటలను విని పెద్ద పత్రికల విలేఖరులకు ఒంటిపై తేళ్లు, జెర్రెలు పాకుతున్నట్లుగా విలవిలలాడిపోతారు. వాస్తవానికి వారే అక్కడ మీడియా మహారాజుల్లాగా చెలామణి అవుతూ ఉంటారు. రహస్యాలు తెలుసుకొని ఏజెంట్ల ద్వారా బెదిరింపులకు పాల్పడడం, తమకు పోలీసులు, అధికారులు, రాజకీయ నాయకులు గౌరవం ఇస్తారనే గర్వం వీరిలో ఉబికి వస్తూ ఉంటుంది. ఇటీవల సర్పంచ్‌లుగా ఇద్దరు పెద్దపత్రికల విలేఖరులు ఒక సమావేశంలో ఘర్షణ పడి కొట్టుకున్నంత పనిచేశారు. నువ్వెందుకు వచ్చావంటే నువ్వెందుకు వచ్చావని పత్రికల యజమానులకు మించిన విశ్వాసాన్ని పార్టీల పట్ల ప్రదర్శించారు. ఇక అనకాపల్లిలో విలేఖర్ల జోరు ఎక్కువగానే ఉంది. ఎప్పుడో పెన్సు, కాగితం మరచిపోయిన మాజీ విలేఖరులు కూడా కొత్తగా జేబులో ప్పైరల్ బుక్ పెట్టి ముసిముసినవ్వులు చిందిస్తూ తమ వాటా చందా కోసం మిగిలిన బృందంతో కలిసి వెళుతున్నారు. నువ్వు ఎప్పుడు ఏ పత్రికలో చేరావు అని ఎవరైన ప్రశ్నిస్తే దేశంలో మారుమూల ప్రాంతాల్లో ఉండే దేశబంధు, దైనిక్ భాస్కర్, ఆజ్‌తక్ వంటి హిందీ పత్రికల పేర్లు చెబుతున్నారు. నువ్వు హిందీలో రాయగలవా అంటే అమాంతం వారిపై ఘర్షణకు దిగుతున్నారు. తాము రాసిన వార్త నరేంద్రమోది కూడా చదువుతారని, ఎంపీ అభ్యర్థి ప్రచారం తమ పత్రిక ద్వారానే బీజేపీ అధిష్ఠానికి తెలుస్తుందని, కాబట్టి తమను తగినట్లుగా సత్కరించుకోవాలని, నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇది నిజమో, కాదో తెలియని పరిస్థితుల్లో అభ్యర్థులు తమ వద్ద ఉండే మీడియా మేనేజర్లకు వీరిని అప్పగిస్తున్నారు. వారు కూడా నాలుగుసార్లు తిప్పించుకొని తృణమో ఫణమో చేతిలో పెట్టి పంపిస్తున్నారు. ఇలాంటి మీడియా ప్రతినిధులు అభ్యర్థుల శిబిరాలలో ముసలం కూడా సృష్టిస్తున్నారు. ఒకరొపై ఒకరికి చాడీలు చెప్పడం, వారికి మనశ్శాంతి లేకుండా చేయడం వీరికి ఆనందంగా ఉంటోంది.

ఇక నగరంలో ఘర్షణలకు అవకాశం ఉన్న ప్రాంతాలను కొంతమంది మీడియా ప్రతినిధులు నిశితంగా పరిశీలిస్తున్నారు. అక్కడ తమ ఏజెంట్లను పెట్టి మొబైల్ ఫోన్ ద్వారా ఘర్షణలను చిత్రీకరింపజేసి, వాటిని అభ్యర్థులకు చూపించి ఇది సోషల్ మీడియాలో పెట్టమంటారా లేక నాకు కావల్సింది ఇస్తారా అని బెదిరిస్తున్నారు. డబ్బులు లభించని చోట వ్యతిరేక ప్రచారం వెంటనే ప్రారంభిస్తున్నారు.

భీమిలి లో విప్లవ జ్యోతి అల్లూరి వర్ధంతి కార్యక్రమం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం విప్లవ జ్యోతి అల్లూరి సీతారామ రాజు 100 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమం లో పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ వి జానకి అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం ఆమె అల్లూరి త్యాగ నిరతిని కొనియాడుతూ ఆయన త్యాగాలను యువత ఆదర్శం గా తీసుకోవాలని కోరారు. పాంత్రంగి లో : అల్లూరి జన్మస్థలం పద్మనాభం మండలం పాంత్రంగి లో అల్లూరి వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్ ఎస్ డి పి అప్పలనర్సింహరాజు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ మహంతి అప్పలరమణ, ఎంపీటీసీ లు వెంకట రావు, సంతోష్ రమణ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మైక్రో అబ్జర్వర్లు ప్రతి అంశాన్నీ సునిశితంగా పరిశీలించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమని, వారు ప్రతి అంశాన్నీ సునిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ పేర్కొన్నారు. స్థానిక ఉడా చిల్డ్రన్ ఎరీనాలో మంగళవారం జరిగిన ఒక్క రోజు శిక్షణ సదస్సులో మైక్రో అబ్జర్వర్లను ఉద్దేశించి వారిద్దరూ ప్రసంగించారు. పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అక్కడ పరిస్థితులను గమనించి నివేదించాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడానికి మైక్రో అబ్జర్వర్లు ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందని, దీనిని గుర్తు పెట్టుకొని వారంతా బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రత్యక్షంగా పాల్గొనడానికి వీలులేదని ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ అమిత్ శర్మ స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు తు.చ. తప్పకుండా పాటించాలని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలను నివేదించడానికి మాత్రమే మొబైల్ ఫోన్ వినియోగించాలని సూచించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, డీఆర్ చంద్రకళ మాట్లాడుతూ పలు అంశాలపై మైక్రో అబ్జర్వర్లకు అవగాహన కల్పించారు.

పీసీబీ డిజైనింగ్‌పై వాల్యూ యాడెడ్ కోర్సు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎలక్ట్రానిక్స్ డిజైన్ మరియు మ్యానుఫ్యాక్చరింగ్లో నైపుణ్యాల కోసం పెరుగుతున్న డిమాండ్కు ప్రతిస్పందనగా,డిగ్రీ మరియు పీజీ కోర్సుల కోసం గాయత్రీ విద్యా పరిషత్ కాలేజ్ టేచిబోట్తో కలిసి ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ డిజైనింగ్పైవాల్యూ యాడెడ్ కోర్సును ప్రారంభించింది.

ఎలక్ట్రానిక్ సర్క్యూట్లు మరియు సిస్టమ్ల కోసం డిజైనింగ్ నైపుణ్యాలు మరియు ప్రొటోటైప్ పీసీబీలను అభివృద్ధి చేయడం అనే ప్రాథమిక లక్ష్యంతో ఈ ప్రోగ్రామ్ రూపొందించబడింది. స్కీమాటిక్ క్యాప్చర్, లేఅవుట్ మరియు సిమ్యులేషన్ కోసం పరిశ్రమ- ప్రామాణిక పీసీబీ డిజైన్ సాఫ్ట్వేరన్ను ఉపయోగించడంలో ఇది విద్యార్థికి ఆచరణాత్మక అనుభవాన్ని అందిస్తుంది. ఈ కోర్సు విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ డిజైన్, ఇంజనీరింగ్ మరియు తయారీ పరిశ్రమలలో కెరీర్సు కొనసాగించడానికి అవిష్కరణ మరియు సృజనాత్మకత మరియు పరిశ్రమ సంసిద్ధతను అర్థం చేసుకోవడానికి వీలుకల్పిస్తుంది.

ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. రజని మాట్లాడుతూ ఇలాంటి విలువ ఆధారిత కోర్సులు మా ఇన్స్టిట్యూట్ పాఠ్యాంశాలకు అమూల్యమైన అనుబంధంగా ఉన్నాయని, విద్యార్థులను అవసరమైన నైపుణ్యాలు, విజ్ఞానాన్ని సమకూర్చు తున్నారు అన్నారు. టైరెక్టర్ డాక్టర్ ఎ.ఆనంద్ గారు ఈ కార్యక్రమం ఆనంద్ తమ అభినందనలు తెలియచేసింది ఆశీస్సులు అందించారు.మొత్తం 60 మంది విద్యార్థులు ఈ కోర్సు కోసం నమోదు చేసుకున్నారని, ఎలక్ట్రానిక్ పరిశ్రమ యొక్క పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి మరియు ఎలక్ట్రానిక్స్ రంగంలో విజయవంతమైన కెరీర్లకు విద్యార్థులను సిద్ధం చేయడానికి డిపార్ట్మెంట్ తన కోర్సును విస్తరిస్తోంది అని విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు. కార్యక్రమం లో కె. నటరాజు, ఎ. సుభాషిణి, ఎం. తిరుమలరావు, ఎస్. స్వరూపరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో విజయ దుందుభి మ్రోగించబోతున్నాం-వైసీపీ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్నారు. అటు అధికార వైసీపీ, ఇటు కూటమి అభ్యర్థులు నియోజకవర్గాల్లో ఇంటింటికీ తిరిగి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యలమంచిలి పార్టీ కార్యాలయం నుంచి వేలాదిమందితో పాత జాతీయ రహదారి మీదుగా ధర్మవరం, తులసినగర్, గాంధీనగర్,రైల్వే స్టేషన్ రోడ్డు మీదుగా మంగళవారం భారీ వాహన ర్యాలీ నిర్వహించారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు బూడి ముత్యాలనాయుడు, నియోజకవర్గ వైసిపి శాసనసభ్య అభ్యర్థి యువి రమణమూర్తి రాజు(కన్నబాబు), మున్సిపల్ చైర్ పర్సన్ విళ్ళా రమా కుమారి,ఎన్నికల పరిశీలకులు రొంగలి జగన్నాథం, మాజీ డిసిసిబి చైర్మన్ యు. సుకుమార్ వర్మ,నియోజకవర్గ వాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూడి ముత్యాల నాయుడు, యు.వి. రమణమూర్తి రాజు (కన్నబాబు) లు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఇచ్చిన సంక్షేమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. అదే విధంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులుగా పాటి చేస్తున్న బూడి ముత్యాల నాయుడును, అసెంబ్లీ అభ్యర్థిగా ఆయనను ఈవిఎం ప్యాడ్ లో 2వ నెంబర్ పై ఉన్న ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ వాహన ర్యాలీలో ఎంపీపీ బోడెం గోవింద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైర్మన్ బొద్దపు యర్రయ్య దొర,వైస్ ఎంపిపి రాజాన శేషు, కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, రాపేటి సంతోష్, కిరణ్, తుంపాల శ్రీను,నుంకర మరిణీశ్వరరావు, దాసరి చిన్నమ్మలు కుమార్,కో-అప్షన్ సభ్యులు దూది సర్దింహమూర్తి,షేక్ బీబీ,సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ఏపీలో ఉద్యోగుల ఓటుకు నోటు వ్యవహారంపై ఈసీ ఆగ్రహం

వచ్చిందన్నారు. ఉద్యోగులు నగదు తీసుకోవడం చాలా దారుణమని ఆయన తెలిపారు. పశ్చిమ గోదావరిలో నగదు పంపిణీ చేస్తున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు.

ఒంగోలులో యూపీఐ ద్వారా కొంతమంది ఉద్యోగులకు నగదు పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని సీఈవో తెలిపారు.

ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్నట్లు తెలిపారు. నగదు తీసుకోవాలనుకునే ఉద్యోగులకు ఆయన తీవ్ర హెచ్చరికలు చేసారు. కాల్ డేటా రికార్డు,బ్యాంక్ అకౌంట్ ఆధారంగా ఆయా ఉద్యోగులను సస్పెండ్ చేస్తామని సీఈవో హెచ్చరించారు. నెబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవన్నారు.

చందనోత్సవ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయండి: కమిషనర్

భక్తులకు రహదారి మార్గములో ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా సమృద్ధిగా విద్యుత్ దీపాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల కొరకు పార్కింగ్ ప్రదేశాలతో పాటు స్వామి దర్శన మార్గాలలో సూచిక బోర్డు లను ఏర్పాటు చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ కొరకు మూడు షిఫ్టులో పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారిని ఆదేశించారు. చందనోత్సవం ఏర్పాట్ల పనులను నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేయాలని సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. దర్శనానికి వచ్చే భక్తులకు జివిఎంసి కల్పిస్తున్న సేవలలో ఎటువంటి నిర్లక్షం వహించరాదని అధికారులకు కమిషనర్ సూచించారు.

ఈ సమావేశంలో ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు డాక్టర్ వి.సన్యాసిరావు, పర్యవేక్షక ఇంజనీర్లు కె.వి.ఎన్.రవి, వినయ్ కుమార్, శాంసన్ రాజు, రామ్మోహన్ రావు, వేణుగోపాల్, సి.సి.పి. సురేష్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డి సి (ఆర్) ఎస్.శ్రీనివాస్, జోనల్ కమిషనర్లు శైలజ వల్లి, ఆర్డీవి కృష్ణ, హైమావతి, ఎ.ఎం.ఒ.హెచ్.ఒ కిషోర్, ఎసిపి శాస్త్రి, బయోలజిస్ట్ సాంబమూర్తి, ఆర్ఎఫ్ఒ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశ ప్రకటన విడుదల

సీట్లు కేటాయింపు ఇలా..

మొత్తం నాలుగు క్యాంపస్‌లలో.. ఒక్కో క్యాంపస్‌కు వెయ్యి సీట్లు అందుబాటులో ఉంటాయి. వీటిల్లో ఆర్థికంగా వెనుకబడిన సామాజిక వర్గాలకు 100 సీట్లు కేటాయిస్తారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులకు 25 శాతం సూపర్ న్యూమరీ సీట్లు కేటాయిస్తారు. పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్ ప్రకారంగా సీట్లు కేటాయింపు ఉంటుంది. అభ్యర్థుల మెరిట్ ఆధారంగా కేటగిరీ వైజ్ ప్రాధాన్యత క్రమంలో క్యాంపస్‌లను కేటాయించడం జరుగుతుంది. ఒకసారి క్యాంపస్ కేటాయించిన తర్వాత ఎట్టిపరిస్థితుల్లో బదిలీకి అవకాశం ఉండదు.

ఫీజు వివరాలు..

పీయూసీ కోర్సుకి ట్యూషన్ ఫీజు కింద ఒక్కో ఏడాది రూ.45 వేలు చెల్లించవల్సి ఉంటుంది. బీటెక్ ప్రోగ్రాంకు ఏడాదికి రూ.50 వేల చొప్పున చెల్లించాలి. ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ట్యూషన్ ఫీజు కింద ఏడాదికి రూ.1.50 లక్షలు చెల్లించాలి.

ముఖ్యమైన తేదీలు ఇవే..

ఆన్‌లైన్ దరఖాస్తులకు ప్రారంభ తేదీ: మే 8, 2024. ఆన్‌లైన్ దరఖాస్తులకు తుది గడువు: జూన్ 25, 2024. ధ్రువపత్రాల పరిశీలన తేదీలు: జులై 1 నుంచి 5 వరకు ఫలితాల ప్రకటన తేదీ: జులై 11, 2024. ప్రవేశాల ప్రారంభ తేదీ: జులై మూడో వారం నుంచి

ఏయూ ఈఈటీ 2024 పీఓస్టే ఫలితాలు విడుదల

పరీక్షకు 4349 మంది దరఖాస్తు చేయగా, 3952 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష ఫలితాలను ఏయూ వెబ్‌సైట్‌లో ఉంచారు. త్వరలో కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేస్తారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు పాల్గొన్నారు.

ర్యాంకర్లు వీరే... ఆఖరి ఫలితాలలో పెందుర్తికి చెందిన యు.సాయి ఈశ్వర్ మెదటి ర్యాంకును, చంద్రంపాలెంకు చెందిన కె.సాయి ప్రణీత్ రెండవ ర్యాంకును, తగరపువలసకు చెందిన జి.మోహన్ సాయి సంపత్ మూడవ ర్యాంకును, రాజమండ్రికి చెందిన ఎస్.డి.వి. సంకల్ప్ నాల్గవ ర్యాంకును, పాలకొల్లుకు చెందిన డి.జె.నాగ మంజుల ఐదవ ర్యాంకును సాధించారు.

పెంచిన మద్యం ధరల్లో జగన్, పెద్దిరెడ్డి వాటా ఎంత?: చంద్రబాబు

ఎంపీ అయితే.. పెద్దిరెడ్డికి నిద్ర పట్టదు. అతని ఆధిపత్యానికి కిరణ్ కుమారెడ్డి చెక్ పెడతారు. మామిడి కాయల కొనుగోలులో కూడా కమీషన్లు కొట్టేశారు. ఇసుక, మద్యం వ్యాపారం మొత్తం పెద్దిరెడ్డి కుటుంబానిదే. ఆ కుటుంబమంతా అవినీతి చేసి రూ.30వేల కోట్లు కొట్టేశారు. అక్రమ కేసులు పెట్టించి ప్రజలను వేధించారు. అంగళ్లలో తెలుగుదేశం కార్యకర్తలపైదాడి చేసి.. నాతో పాటు 400 మంది కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు. మా కార్యకర్తలు ఎంత బాధపడ్డారో దానికి తగిన మూల్యం చెల్లిస్తాం.

జగన్ ముఖ్యమంత్రి అయ్యాక బాదుడే బాదుడు. మద్యం ధరలు, కరెంటు ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. చివరికి చెత్తపై కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్. 2019లో కోడికత్తి డ్రామా, ఇప్పుడు గులకరాయి నాటకం ఆడుతున్నారు. మద్యపాన నిషేధం అన్నారు. ప్రభుత్వమే మద్యం అమ్మే పరిస్థితి వచ్చింది. పెంచిన మద్యం ధరల్లో జగన్, పెద్దిరెడ్డి వాటా ఎంత? అవినీతి సొమ్మును కక్కించి జూన్ 4 తర్వాత పేదలకు పంచుతాం" చంద్రబాబు ప్రకటించారు.

మాజీ సీఎం, రాజంపేట కూటమి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమారెడ్డి మాట్లాడుతూ..పుంగనూరులో పెద్దిరెడ్డిని ఇంటికి పంపాల్సిందేనని పిలుపునిచ్చారు. "డీసీసీ పదవి కోసం నా కాళ్లు పట్టుకున్న వ్యక్తి పెద్దిరెడ్డి. చంద్రబాబు రోడ్లు మంజూరు చేస్తే.. పెద్దిరెడ్డి కమీషన్లు తీసుకున్నారు. ప్రజల నుంచి కూడా కమీషన్లు తీసుకునే వ్యక్తికి ఓటు వేస్తారా? మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎయిడ్స్ కంటే ప్రమాదకరం. ఆయన ఇచ్చిన డబ్బులు తీసుకొని మోసపోవద్దు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు ఉంటాయి. ప్రజలు ధైర్యంగా ఓటు వేయాలి" అని విజ్ఞప్తి చేశారు.

హోం ఓటింగ్ ప్రక్రియ పక్కాగా జరగాలి : జేసీ అశోక్

లేని వృద్ధులు, దివ్యాంగులు కోసం తొమ్మిదో తేదీన మరో అవకాశం కల్పిస్తామని తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు, హోం ఓటింగ్ బృందాలు, సెక్టార్ అధికారులు, వివిధ రాజకీయ పక్షాలు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేను ముస్లింలకు, ఇస్లాంకు వ్యతిరేకం కాదు

అసత్య ప్రచారం చేస్తున్నారని... దాని నుంచి లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు.

ముస్లిం వ్యతిరేకులు అంటూ తమపై అబద్ధాలు ప్రచారం చేస్తు... వారేమో కపట ప్రేమను చూపిస్తారని విమర్శించారు. కానీ ఇప్పుడు ముస్లిం సమాజం చైతన్యవంతంగా మారిందన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దు చేసినప్పుడు ముస్లిం సోదరీమణులు తన నిజాయితీని అర్థం చేసుకున్నారన్నారు.

ఆయుష్మాన్ కార్డులు ఇచ్చినప్పుడు, కరోనా వ్యాక్సిన్లు అందించినప్పుడూ అలాగే భావించారన్నారు. తాను ఎవరి పైనా వివక్ష మాపలేదని అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. అందరినీ తప్పుదోవ పట్టించేందుకు వివక్షాలు రకరకాల అబద్ధాలు చెబుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పంచాంగం

బుధవారం 08-05-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్రమాసం

తిథి	: బ. అమావాస్య ఉ. 08.52
నక్షత్రం	: భరణి ప. 02.11
వర్జ్యం	: రా. 01.42 ల 03.14

వైసిపి తీర్థం పుచ్చుకున్న 56వ వార్డు యువకులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పశ్చిమ నియోజక వర్గం పరిధి 56 వార్డు అధ్యక్షులు ఆదారి శ్రీను ఆధ్వర్యంలో వార్డుకు చెందిన పలువురు యువకులు వైసిపి పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి ఆదాలరి ఆనంద్ కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదారి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల తో పాటు కార్యకర్తల సమస్యలు కూడా పరిష్కరిస్తానని, ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. వైసిపి మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ, ఓటును అభ్యర్థించాలని చెప్పారు. నియోజవర్గంలో ఇప్పటికే ప్రజా మద్దతు తమకు ఉందని, దానిని కార్యకర్తలు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు సర్వసిద్ధి సాయిలత, ఎర్రినుకూమార్, ఎలమంచిలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బాలికకు ఆర్థిక సహాయం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): పదవ తరగతిలో 595 మార్కులు సాధించిన భీమిలి కు చెందిన ఉత్తమ బాలిక రిషితకు మంగళవారం 'సా' ఆర్థిక సహాయం చేసింది. స్థానిక సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ క్లబ్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కోట మల్లికార్జునరావు క్లబ్ తరుపున రిషిత కు 25 వేల రూపాయిల నగదును బహుమతిగా అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ స్థానిక బ్యాంక్ కాలనీ వద్ద గల సన్ స్కూల్ లో విద్యను అభ్యసించి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించి భీమిలి మండలం లో నే గాకుండా జిల్లా స్థాయిలో కూడా ఉత్తమ బాలిక గా గుర్తింపు పొంది ఇటు సన్ స్కూల్ కు అటు భీమిలి కి మంచి పేరు తీసుకురావడం అభినందనీయం అని అన్నారు. కార్యక్రమం లో వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డైట్‌లో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక జిల్లా విద్యా శిక్షణ కేంద్రం(డైట్) లో మంగళవారం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ జరిగింది. ఎన్నికల విధులు నిర్వహించనున్న పోలీస్‌లో ఎన్నికల రిటర్నింగ్ ఉద్యోగులు తదితరులు మొత్తం 1174 మందికి ఓటు హక్కు వినియోగం కు ఎన్నికల సంఘము అవకాశం ఇచ్చినట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్ డి ఓ భాస్కర రెడ్డి తెలిపారు. ఎన్నికలనిర్వహణ నోడల్ అధికారి(అనంతపురం ఎం ఆర్ ఓ) హేమంత్ కుమార్ అధ్వర్యంలో డైట్ లో ఏర్పాటు చేసిన 3 పోలింగ్ కేంద్రాలలోఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 వరకు నిర్వహించిన పోలింగ్ లో పలువురు తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ వి జానకి భీమిలి తహసీల్దార్ గోవింద్, ఎస్ ఐ గంట హరీష్ తదితరులు పాల్గొన్నారు.కాగా 3 రోజులపాటు పోస్టల్ బ్యాలెట్ నిర్వహించనున్నామని అలాగే 85సంవత్సరాలు దాటిన వృద్ధులకు సిబ్బంది ఇంటి వద్దకు వెళ్లి హోమ్ ఓటింగ్ నిర్వహించనున్నారని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాస్కర రెడ్డి తెలిపారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 08-05-2024

మేలుకోండి మిత్రులారా

ఒక ప్రముఖ వ్యాపారవేత్త ఉదయాన్నే జాగింగ్ కు బయలుదేరి దారిలో యాక్సిడెంట్ లో చనిపోయారు. చిత్రగుప్తుని సూచనల మేరకు యమభటులు ఆత్మని తీసుకుని బయలుదేరారు. దారిలో స్వర్గలోకపు సైనికులు ఇదే ఆత్మ కోసం వస్తూ కనిపించారు. అదేమని ప్రశ్నిస్తే ఇతను మరణించిన ఘడియలు మంచివి కనుక మాతో పంపమని వాదించారు. ఇలా తేలడం కష్టమని యముని వద్దకు పంచాయతీకి వెళ్ళారు. యమధర్మరాజు అంతా విని ఆ వ్యాపారవేత్తనే ఎటు వెళ్ళాలో తేల్చుకోమని అందుకుగాను ఒకరోజు అక్కడ, ఒకరోజు ఇక్కడ ఉండమని తీర్పు ఇచ్చారు. అదే తడవుగా యమభటులు ముందు మా లోకం చూడమని తీసుకుని వెళ్లారు. లోనికి వెళ్ళగానే తనకంటే ముందు చనిపోయిన పాత మిత్రులు ఎదురొచ్చి ఆహ్వానించారు. సరదా పలకరింపులు, తాను భూలోకంలో ఆడిన ఆటలు అన్నీ సరదాగా సాగుతున్నాయి. ఒకవైపు ఫాస్ట్ బీట్ పాటలతో, బిర్యానీ, మందు పార్టీలతో, ఆటపాటలతో సమయం గడిచింది కూడా తెలియకుండా రోజు పూర్తయింది.

మరుక్షణం స్వర్గలోక భటులు ప్రత్యక్షమై తమలోకానికి తీసుకొని వెళ్ళారు. అక్కడ కూడా పరిచయం ఉన్న కొందరు మిత్రులు సాదరంగా ఆహ్వానించారు. మంద్రమైన సంగీతం హాయిగా ఉంది. భగవంతుని కీర్తనలు, సత్సంగాలు, ఆలోచింపచేసే బోధలతో నిండుగా సాగింది ఆరోజు. సాత్విక ఆహారం, అవసరమైన పోషకాలు నిండిన పానీయాలతో భోజనం పెట్టారు. మనసుకి హాయిగా ఉండగా నిద్ర పట్టేసింది. తెల్లవారుతూనే యమధర్మరాజు ముందు నిలబెట్టారు. నీ నిర్ణయం ఏమిటని అడగగానే కాస్త సందిగ్ధంలో పడి మళ్ళీ తన మిత్రులు అంతా ఉన్నారు, విలాసవంతమైన జీవితం అటే ఉందని యమలోకమని బదులిచ్చాడు.

వెంటనే యమభటులు ఆ వ్యాపారవేత్తని తీసుకొని వెళ్ళి పోయారు. నరక ద్వారం లోకి రాగానే అంతా మురికి కూపంలా కనిపించింది. నిన్న తనను ఆహ్వానించిన మిత్రులు మురికి వస్త్రాలతో, వెట్టి చాకిరి చేస్తూ, మధ్యలో భటుల చేతిలో దెబ్బలు తింటూ కనిపించారు. వెంటనే "ఇదేమిటీ? నిన్న ఇలా లేదు కదా నరకం ఈనాడు ఇలా ఉంది" అని భటులను ప్రశ్నించాడు.

"నిన్న మేము ప్రచారంలో భాగంగా నిన్ను ఆకర్షించేలా అన్నీ అలా చూపించాము. నిన్ను మా వైపు తిప్పుకునే ప్రయత్నం అది. నువ్వు అదే నిజమనుకుని మాకే ఓటు వేసావు. ఇక నువ్వు మా బానిసవి పద!" అంటూ చేతిలోని శూలంతో బాధించడం మొదలుపెట్టారు.

"అయ్యో! సాదాగా ఉన్న నిజమైన స్వర్గాన్ని వదిలి ఆర్భాటాలు అద్దిన నరకాన్ని నిజమని నమ్మి చేజేతులా వచ్చిన అవకాశం నాశనం చేసుకున్నా"నని చింతిస్తూ నరకకూపంలోకి చేరిపోయాడు.

మిత్రులారా! ఓటన్నది మన హక్కయితే, ఈ ఆకర్షణలు, ప్రలోభాలు, ధనం ఇవన్నీ మన బలహీనతలను లొంగదీసుకోవాలనుకునే ప్రయత్నాలు. నిజంగా మనకోసం, మనకి ఉపయోగపడే నాయకులు ఎవరో ఆచి తూచి ఎన్నుకోండి. ప్రలోభాలకు లోనయితే మరో అయిదేళ్ళవరకూ వారికి మనం బానిసలమవుతాం!

మేలుకోండి మిత్రులారా మనకి నిర్ణయం తీసుకునే అవకాశం వచ్చింది, వదులుకోవదు... నిర్ణయిద్దాం!

అరకు పార్లమెంటు, పాడేరు అసెంబ్లీ లో కూటమి అభ్యర్థులు గెలుపే ఖాయం

పాడేరు, (విశాఖ సమాచారమ్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాలే అరకు పార్లమెంట్ అభ్యర్థిని కొత్తపల్లి గీత ,పాడేరు అసెంబ్లీ అభ్యర్థిని గిడ్డి ఈశ్వరి గెలుపు ఖాయమని బీజేపీ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి నరేంద్ర ప్రకాశ్ అన్నారు. ఆయన పాడేరు బీజేపీ పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 13 జరిగే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారు అని తెలిపారు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమకు అనుకూలంగా వుండే అవకాశం ఉందని అన్నారు, ముఖ్యంగా ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన ఉచితంగా బియ్యాన్ని అందిస్తున్నామని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అనేకమంది పేదలకు మేలు జరుగుతుంది, గిరిజన ప్రాంతాల్లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా ప్రతీ మారుమూల ప్రాంతాల్లో రహదారి నిర్మాణం చేయడంతో గ్రామాల్లో రవాణా సౌకర్యం కల్పించడం జరిగింది అని ఆయన తెలిపారు, విజయనగరం నుండి రంపచోడవరం వరకు విస్తరించి ఉన్నా ప్రాంతాల్లు కలుపుతూ జాతీయ రహదారి నిర్మాణం వేగవంతంగా జరుగుతుంది, పాడేరు లో మెడికల్ కళాశాల నిర్మాణం వల్ల ఈ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో కి వస్తాయని తెలిపారు ,విద్య పరంగా 17 ఇంగ్లిష్ మీడియం ఏకలవ్య పాఠశాలలు నిర్మాణం చేస్తున్నారు అని ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నిధులు ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఇవన్ని తమ ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విజయానికి దోహద పడతాయని ప్రతీ ఓటరు నరేంద్ర మోడీ కి మద్దతు ఇచ్చి కమలం, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని మీ మీడియా ద్వారా ప్రజలని కోరి ప్రార్థిస్తున్నా అని ఆయన తెలిపారు పాడేరు అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి నరేంద్ర ప్రకాష్ వివరించారు ,ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణా రావు,బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి రవికుమార్ సెనుమాక, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు లకే స్వాతి, బీజేపీ పార్లమెంటరీ నాయకులు చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వంద శాతం వెబ్ కాస్టింగ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో పార్లమెంటుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో (పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కలిపి) 15 లక్షల 96 వేల 916 మంది ఓటర్లు వున్నారని, 4449 మంది సర్వీసు ఓటర్లు కలరని చెప్పారు. 1828 పోలింగ్ కేంద్రాలు వున్నాయన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 1859 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1927 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 7480 మంది ఇత పోలింగ్ అధికారులు వున్నారని తెలిపారు. 380 మంది సూక్ష్మపరిశీలకులను నియమించామని చెప్పారు. 1000 మంది 85 సం.లు నిండిన, దివ్యాంగులైన ఓటర్లనుండి ఫారం-12 హోమ్ ఓటింగ్ కు ధరఖాస్తు చేయగా 880 మంది హోమ్ ఓటింగ్ ను వినియోగించుకు న్నట్లు చెప్పారు. అత్యవసర సేవలకు చెందిన 1340 మందికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వగా ఇప్పటి వరకు341 మంది వోటువేసి తిరిగి పంపించారని తెలిపారు. ఎన్నికల విధులలో వున్న 11,518 మంది పోస్టల్ బ్యాలట్ తీసుకోగా 6వ తేదీ నాటికి వారిలో 5126 మంది ఓట్ చేసారన్నారు. పార్లమెంటుకు పోటీ చేయుచున్న అభ్యర్థులందరూ తమ బూత్ఏజెట్లను నియమించాలన్నారు. ఇతర నియమ నింబంధనలను గూర్చి వివరించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. బి.దయానిధి, నోడల్ అధికార్లు ఏపిఎంఐపి ఏడి జి.వి.లక్ష్మి, మత్స్యశాఖ డిడి పి.ప్రసాదు, పశుసంవర్ధక శాఖ జెడి బి.ప్రసాదు, డిఎంఅండ్ హెచ్ వో ఏ.హేమంత్, సిపివో జి.రామారావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, వివిధ అభ్యర్థుల ఏజెంట్లు పి.ఉమాదేవి (బిఎస్పి), వి.అభిషేక్ (కాంగ్రెస్), పి.ప్రకాశరావు పిరమిడ్ పార్టీ ఎం.సంగీత్ (బి.జె.పి), ఎ.అనిల్ కుమార్ (వైసిపి), ఎస్.కె. భాషా (ఇండిపెండెంట్) తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం

విజయనగరం: పోలింగ్ బూత్ లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభం నుండి పూర్తయ్యేవరకు ప్రతి అంశాన్ని క్షున్నంగా పరిశీలించి అనెక్షర్- 28 లో రిపార్ట్ ను సాధారణ పరిశీలకులకు పంపవలసి ఉంటుం దని స్పష్టం చేస్తారు. పి.ఓ. లకు, ఎపిఓలకు, ఎం.ఓ లకు ఇప్పటికే 3 సార్లు శిక్షణలు పూర్తి చేయడం జరిగిందని మానవ తప్పిదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో సూక్ష్మ పరిశీలకులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో సాధారణ పరిశీలకులు తలేత్ పర్వేజ్ ఇక్బాల్ , హనీష్ చాబ్ర లతో కలసి కలెక్టర్ శిక్షణా కార్యక్రమం లో సూక్ష్మ పరిశీలకుల విధులను, బాధ్యతలను గురించి వివరించారు. సూక్ష్మ పరిశీలకులంతా 12 వ తేదీన ఉదయం నియోజకవర్గం స్థాయి లో డిస్ట్రిబ్యుషణ్ సెంటర్ లో రిపార్ట్ చేయాలని ముందుగా పోలింగ్ స్టేషన్ పరిధి లో కనీస సౌకర్యాలను తనిఖీ చేసి సాధారణ పరిశీలకులకు నివేదిక నివ్వాలని తెలిపారు.

పోలింగ్ రోజున ఉదయం 5.30 కె మాక్ పోల్ ప్రారంభించాలని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు క్యు లో ఉన్నవారికి స్లిప్పులను ఇచ్చి పోలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. సీక్రసి ఆఫ్ ఓటు ఉండేలా చూడాలని, నిబంధనల మేరకు ఓటింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ బూత్ లో ఎన్నికల సిబ్బంది, పోలింగ్ ఏజెంట్ లు ఎవరికీ కేటాయించిన సీట్లలో వారు కూర్చొవాలని తెలిపారు. పోలింగ్ బూత్ లోనికి వచ్చిన ఓటర్లతో ఏజెంట్లు కాకుండా ఎన్నికల సిబ్బంది మాత్రమే మాట్లాడాలని సూచించారు. బూత్ లో ఎలాంటి కాంపయిన్ జరగకూడదని లోపలకు మొబైల్ ఫోన్ లను అనుమతించరాదని, పార్టీ గుర్తులు, రంగులు, కండువాలు, జండాలు వంటివి ఉండకూడదని స్పష్టం చేసారు. పోలింగ్ బూత్ కు 100 మీటర్ల దూరం లోపల ఎలాంటి ప్రచారం జరగకూడదని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఆర్ .ఓ ఈ వి ఎం క్లోజ్ బటన్ తప్పని సరిగా ప్రెస్ చేయాలని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ ను వెబ్ కాస్టింగ్ , వీడియో గ్రఫి చేయడం జరుగుతుందని, పోలింగ్ ఏజెంట్ లు అభ్యర్థికి ఒక్కరు మాత్రమే బూత్ లో ఉండాలని, మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఏజెంట్ రిలీవర్ ఉండకూడదని స్పష్టం చేసారు. మీడియా వారికీ ఎన్నికల కమిషన్ జారీ చేసిన అథారిటీ లెటర్ ఉంటేనే అనుమతించాలని మిగిలిన వారిని అనుమతించకూడదని తెలిపారు.

మాస్టర్ ట్రైనర్ సుధాకర్ రావు ఓటింగ్ విధానం , చాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్లైండ్ ఓటు , బిలో ఏజ్ , రెజక్టెడ్ ఓటు తదితర ఓట్లను ఎలా వేయాలనే అంశాలను పిపిటి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమం లో డి.ఆర్ .ఓ అనిత, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు, వయో వృద్ధులకు వసతుల కోసం సాక్షం యాప్

విజయనగరం: వచ్చే సాధారణ ఎన్నికల్లో జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకునే వయో వృద్ధులు, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాల వద్ద తగిన వసతులు కల్పించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.నాగలక్ష్మి తెలిపారు. ఈ వసతులను వినియోగించుకునే నిమిత్తం ఎన్నికల సంఘం రూపొందించిన సాక్షం యాప్ లో వారు తమ పేరు నమోదు చేసుకోవలసి వుంటుందని పేర్కొన్నారు. సాక్షం యాప్ లో నమోదు చేసుకున్న దివ్యాంగులు, వయో వృద్ధులకు వీల్

చైర్, పోలింగ్ కేంద్రానికి తీసుకువెళ్లి తిరిగి ఇంటికి తీసుకువచ్చే విధంగా రవాణా సౌకర్యం, తాగునీరు, మరుగుదొడ్లు, షెల్టర్, పార్కింగ్, వాలంటీర్ సేవలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయా ప్రాంత బి.ఎల్.ఓ.ల ద్వారా ఈ సేవలు అందిస్తారని తెలిపారు.

సాక్షం యాప్ వినియోగంపై రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు సి.ఈ.ఓ. నిర్వహించిన ఆన్ లైన్ సమావేశంలో దివ్యాంగులు, వయో వృద్ధులకు సాక్షం యాప్ పై ఆయా వర్గాల వారికి కల్పిస్తున్న వసతులపై అవగాహన కల్పించి ఈ యాప్ ద్వారా అందిస్తున్న సేవలను వారు పొందేలా సూచనా చేసినట్లు దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఏ.డి. జి.వి.బి.జగదీష్ తెలిపారు.

చోడవరం కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగతా శ్రీనివాస్ నియోజకవర్గ పరిధిలో గల బుచ్చయ్యపేట మండలం పద్మాది, అగ్రహారం గ్రామాల్లో ఉపాధి కూలీలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని, ఉపాధి కూలీలకు 400 రూపాయలు ఇస్తామని, గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి చెరకు తోలిన రైతులందరూ టన్నుకు 4000 రూపాయలు చెల్లిస్తామని చెప్పారు.

జిల్లాలో ప్రారంభమైన హోమ్ ఓటింగ్

విజయనగరం: జిల్లాలో హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యింది. పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయడానికి అవకాశం లేని 85 ఏళ్లు పైబడిన వయో వృద్ధులు, 40 శాతం వికలాంగత్వం దాటిన విభిన్న ప్రతిభావంతులు తమ ఇంటివద్దనే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ ఈ ఏడాది కొత్తగా అందుబాటులోకి తీసుకువచ్చింది. హోమ్ ఓటింగ్ సదుపాయాన్ని వినియోగించుకోవడానికి 86 మంది దివ్యాంగులు, 156 మంది వయో వృద్ధులు ధరఖాస్తు చేసుకున్నారు. వీరి ఇళ్లకు వెళ్లి ఓటు తీసుకొనే ప్రక్రియ మంగళవారం ప్రారంభించారు. సెక్టార్ అధికారుల పర్యవేక్షణలో, పిఓలు, బిఎల్వోలు, మైక్రో అబ్జర్వర్లు, పోలీసు సిబ్బంది, దరఖాస్తు చేసినవారి ఇంటింటికి వెళ్లి, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో హోమ్ ఓటింగ్ చేయించారు.

ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం 20వ వార్డు. పెదవాల్తేరు 158. పోలింగ్ బూత్ పరిధిలో. 20వ వార్డు సీనియర్ నాయకులు అధ్వర్యంలో. వైఎస్ఆర్సిపి గడపగడప యాత్ర ప్రచారం ఈ ప్రచారంలో అసెంబ్లీ అభ్యర్థి ఎం.వివి. సత్యనారాయణ. అలాగే పార్లమెంట్ అభ్యర్థి. బొత్స ఝాన్సీ. ఈ రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని . ప్రజల వద్దకు ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో. 20వ వార్డు ప్రెసిడెంట్ మద్ది పోలిరెడ్డి. బి. రమాదేవి. వెంకటేశ్వర స్వామి వైర్పర్సన్. శ్రీమతి. పండరీబాయి. నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): పద్మనాభం మండలం లో కాంగ్రెస్ పార్టీ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించింది పార్టీ భీమిలి అభ్యర్థి అడ్డాల వెంకట వర్మ రాజు(హాసిని వర్మ)ఆయన సతీమణి, పార్టీ మహిళా నాయకురాలు అడ్డాల స్వప్న ఇతర నాయకులు మండలం లో కొవ్వాడ, బాంధేవు పురం, మద్ది, గంధవరం తదితర ప్రాంతాలలో విస్తృతం గా పర్యటించి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను వివరించారు. హస్తం గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాలని వర్మ రాజు ప్రజలను కోరారు.

కుక్కే నయం

ఫోన్ గణగణ మోగింది! జ్యోతి పరుగుపరుగున ఫోన్ దగ్గరికి వెళ్ళింది. ఆమె మనసు చాలా ఆందోళనగా ఉంది.

"నమస్కారమండీ" అట్నుంచి ఎవరిదో గొంతు.

"నమస్కారం, చెప్పండి..." జ్యోతి బదులిచ్చింది.

"మీరు కుక్క తప్పిపోయింది అని పేపర్‌లో ప్రకటన ఇచ్చారు కదా!"

"అవునండీ. మీకు కనబడిందా, ఎక్కడ కనబడింది... మీరు ఎవరు, ఎక్కడ ఉంటారు? మీ దగ్గర ఉందా... మేం ఎలా రావాలి? అది లేకపోతే ఇంట్లో ఎవరికీ తిండీతిప్పలు లేవు. ప్లీజ్, ఎక్కడ ఉన్నారో చెప్పండి. ఇప్పుడే బయలుదేరి వచ్చేస్తాం" ఇంచుమించు ఏడుపు గొంతుతో ఆదుర్దాగా అడిగింది జ్యోతి.

"మేము వృద్ధాశ్రమం నుండి మాట్లాడుతున్నామండీ. మొన్న మీరిక్కడ వదిలివెళ్ళిన మీ అత్తామామలను చూడటానికి మీ కుక్క నిన్న సాయంత్రం వచ్చి ఇక్కడే ఉండిపోయింది. ఎంత అదిలించినా వాళ్ళను వదిలి కదలడం లేదు.'

ఏ నూనెలో ఏముంది !

చాలా మందికి జుట్టు ఊడిపోతుంటుంది. పర్యావరణ కాలుష్యం, సరైన లైఫ్‌స్టైల్ లేకపోవడం, చెడు అలవాట్లు, కఠినమైన నీరు జుట్టుపై ఎఫెక్ట్ చూపిస్తాయి. ఇది అనేక కారణాల వల్ల వస్తుంది. మనం ప్రతిరోజూ 100 వెంట్రుకలు కోల్పోవడం సాధారణమైనప్పటికీ, మీరు మీ వేళ్ళతో జుట్టుని సరిచేసినప్పుడల్లా మరింత జుట్టు ఊడుకుంది. అటువంటి జుట్టు రాలడం పరిస్థితులను పరిష్కరించేందుకు 5 బెస్ట్ ఆయిల్స్ ఉన్నాయి.

ఇవి మీ జుట్టు సమస్యల్ని తీర్చి త్వరగా పెరిగేలా చేస్తాయి. మీరు చేయాల్సిందల్లా ఆయిల్ డిస్పెన్సర్ బాటిల్‌లో అన్ని నూనెలను సమానంగా కలిపి వారానికి రెండు సార్లు వాడండి.

కొబ్బరి నూనె: ఇండియాలో ఉత్పత్తి చేసిన కొబ్బరి నూనె ప్రొటీన్ లోపాన్ని సరిచేస్తుంది. కొబ్బరి నూనెతో రెగ్యులర్‌గా మసాజ్ చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గి, మెత్తగా చక్కగా కనిపిస్తుంది. కొబ్బరి నూనెలో ఉండే ఫ్యాట్ చైన్స్ క్యూటికల్స్‌ని తగ్గిస్తాయి. జుట్టుని లోతుగా హైడ్రేట్ చేస్తాయి.

ఆముదం: ఇతర నూనెల మాదిరిగా కాకుండా, ఆముదంలో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్, ప్రోటీన్స్, విటమిన్స్, కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. అందువల్ల తలకి పోషణని అందిస్తుంది. జుట్టు సాఫ్ట్‌గా మారేందుకు అవసరమైన పోషకాలు అందుతాయి. ఇది జుట్టుని బలపరుస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. దీంతో మీ సమస్య పరిష్కారమవుతుంది.

బాదం నూనె: పొడి జుట్టు చివర్లు చాలా రఫ్‌గా ఉంటాయి. పెళుసుగా మారి ఊడిపోతుంటాయి. ఈ సమస్యను తగ్గించుకోవాలంటే బాదం నూనె రెగ్యులర్‌గా అప్లై చేయండి. తక్కువ డ్యామేజ్ అయిన జుట్టు చివర్లు దీని ద్వారా తగ్గుతాయి. బాదం నూనెలో ఎక్కువగా విటమిన్ ఇ ఉంటుంది. ఇది సహజ యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గించి, రిపేర్ చేస్తుంది.

ఆలీవ్ ఆయిల్: ఆలీవ్ ఆయిల్ జుట్టు రాలడానికి కారణమయ్యే డై హైడ్రోటెస్టిరాన్, డిహెచ్‌టీ అనే హార్మోన్‌ని బంధించకుండా నిరోధిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. మీ జుట్టులో చుండ్రు ఉంటే ఆలివ్ ఆయిల్‌లోని యాంటీ ఫంగల్ లక్షణాలు దానిని క్లియర్ చేస్తాయి. ఆలివ్ ఆయిల్ మాయిశ్చరైజింగ్ ప్రభావాలు జుట్టుని పెరిగేలా చేస్తాయి.

రోజ్ మెరీ ఆయిల్: రోజ్ మెరీ ఆయిల్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించేందుకు మినాక్సిడిల్‌లా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని ఓ అధ్యయనం చెబుతుంది. మగవారి బట్టతల ట్రీట్‌మెంట్‌కి ఇది ఓ ఎంపిక. పొడవైన, మెరుస్తున్న జుట్టుని పొందాలంటే పైన చెప్పిన ఏదో ఒక ఆయిల్ లేదా అన్ని కలిపి దానికి 10 చుక్కల రోజ్‌మెరీ ఎసెన్షియల్ ఆయిల్ రాసి రెగ్యులర్‌గా మసాజ్ చేయండి. సమస్య పరిష్కారమవుతుంది.

చింతపండుతో చెమక్కు మనిపించే అందం

కూరల్లో, పచ్చళ్లో పులుపు రుచి కోసం చింతపండును ఎక్కువగా వాడుతుంటాం. చింతపండు మీ చర్మాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. చింతపండులో విటమిన్స్, ఐరన్, పొటాషియం, ఫైబర్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మొటిమలు, మచ్చలు వంటి చర్మ సమస్యలను తగ్గించడానికి, చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చడానికి సహాయపడుతుంది?

బ్లీచ్‌గా: చింతపండు న్యాచురల్ బ్లీచ్‌గా సహాయపడుతుంది. కొద్దిగా చింతపండును తీసుకొని పావుగంట పాటు వేడినీటిలో నానబెట్టాలి. తర్వాత చింతపండును మెత్తగా పిసికి గుజ్జు తీయాలి. ఈ గుజ్జులో అరటిపండు గుజ్జు, శెనగపిండి వేసి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని ముఖానికి, చేతులకు అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇది బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేసి, చర్మాన్ని శుభ్రం చేస్తుంది. ఇది చర్మంపై పేరుకున్న వ్యర్థాలను, డెడ్ స్కిన్ సెల్స్‌ను తొలగిస్తుంది. మీ చర్మాన్ని తాజాగా మారుస్తుంది.

టోనర్‌గా: రెండు చెంచాల చింతపండు రసాన్ని తీసుకొని దీనికి రెండు చెంచాల టీ డికాషన్‌ను కలపాలి. ముఖం శుభ్రం చేసుకున్న తర్వాత, ఈ మిశ్రమాన్ని దూదిలో ముంచి ముఖానికి అప్లై చేసుకోవాలి. పదిహేను నిమిషాలపాటు ఆరనిచ్చి చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇది న్యాచురల్ టోనర్‌లా పనిచేస్తుంది.

స్క్రబ్: చింతపండు గుజ్జును కొద్దిమొత్తంలో తీసుకొని దానికి టేబుల్ స్పూన్ నిమ్మరసం, అరచెంచా బేకింగ్ సోడా, చెంచా పంచదార కలపాలి. ఈ మిశ్రమంతో శరీరాన్ని మృదువుగా మర్దన చేసుకొని పదిహేను నిమిషాల తర్వాత వేడినీటితో స్నానం చేయాలి. మీరు జుడ్డు చర్మం, మొటిమలతో బాధపడుతుంటే ఈ స్క్రబ్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది.

మొటిమలు తగ్గించండి: టేబుల్ స్పూన్ చింతపండు గుజ్జును తీసుకోవాలి. దీనికి ఒక చెంచా మజ్జిగ మట్టి, కొద్దిగా రోజ్‌వాటర్ కలపాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి ముఖానికి, మెడకు మాస్క్‌లా వేసుకోవాలి.

పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. మొటిమల సమస్య ఉన్నవారు ఈ ప్యాక్ తరచుగా వేసుకుంటే మొటిమల సమస్యకు చెక్ పెట్టవచ్చు.

చర్మం కాంతివంతంగా మెరవాలంటే : ప్రకాశవంతమైన చర్మం కోసం కొద్దిగా చింతపండును తీసుకొని సరిపడినన్ని నీళ్లు పోసి కాసేపు వేడిచేయాలి. చల్లారిన తర్వాత చింతపండు నుంచి గుజ్జును వేరుచేయాలి. టేబుల్‌స్పూన్ గుజ్జును తీసుకొని దానికి అరచెంచా పసుపు కలపాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి, ఆరిన తర్వాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే చర్మం ప్రకాశవంతంగా మారుతుంది.

రక్తాన్ని పెంచే జ్యూస్‌లు



రక్తహీనత అనేది ఎర్ర రక్తకణాల సంఖ్య, హిమోగ్లోబిన్ పరిమాణంలో తగ్గుదల కారణంగా వచ్చే సమస్య. ఫలితంగా రక్తంలో ఆక్సిజన్ తగ్గుతుంది. ఇది వివిధ రకాల వైద్య, ఇతర రకాల వైద్య, భౌతిక కారకాల కారణంగా వచ్చే సమస్య. ఇతర అనారోగ్య సమస్యల కారణంగా వస్తుంది. దీంతో అనేక సమస్యలు ఎదురవుతాయి. అలా కాకుండా రక్తాన్ని పెంచే ఫుడ్స్ కొన్ని ఉన్నాయి. అవేంటో ఇప్పుడు ఈ ఆర్టికల్‌లో తెలుసుకుందాం.

సాధారణంగా, విటమిన్ బి 12, ఫోలిక్ యాసిడ్, ఐరన్ లోపం వల్ల వ్యక్తుల్లో రక్తహీనత ఏర్పడుతుంది. జెనెటిక్ డిస్ఆర్డర్స్, ఎండోక్రైన్ డిజార్డర్స్ కూడా రక్తహీనతకు దారితీసే కారకాలు. ఆయుర్వేదం ప్రకారం, శరీరంలో అసహజమైన దిశలో ప్రవహించే విక్రత దోషం వల్ల పోషకాహార లోపాలు ఏర్పడతాయి.

రక్తహీనతతో బాధపడుతున్నప్పుడు ఆహారం లో ఇనుము, విటమిన్ బి 12 ఎక్కువగా ఉండే పదార్థాలను తినడం, చిప్స్, ఊరగాయ లు, పులియబెట్టిన ఆహారాలు, చేపలు, మొదలైన పులుపు, కారం, ఉప్పగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండడం తప్పనిసరి. దానిమ్మ, జామకాయ, నారింజ, అత్తిపండ్లు, యాపిల్స్, బచ్చలికూర, బీట్‌రూట్, టమాటో, క్యాబేజీ వంటి పండ్లు, కూరగాయలను క్రమం తప్పకుండా భోజనంలో చేర్చుకోవాలి. పప్పులు, మాంసా లు, మెంతులు, నువ్వులు, ధనియాల వంటి విత్తనాలు తీసుకుండే మంచిది. ఎందు కంటే ఇందులో ఐరన్, ముఖ్య పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

తిప్పతీగ, లోధ్రా, మండూర, పునర్నవ వంటి ఆయుర్వేద మూలికలు కూడా రక్తహీనతను తగ్గిస్తాయి. ఉత్తమ ఫలితాల కోసం ఆయుర్వేద నిపుణులని సంప్రదించిన తర్వాత తీసుకో వాలని అంటారు.

దానిమ్మ, గూస్బెర్రీ, నారింజ, అత్తిపండ్లను, యాపిల్స్ వంటి పండ్లు, కూరగాయల రసం తీసుకోవాలి. బచ్చలికూర, బీట్‌రూట్, టమా టో, క్యాబేజీ వంటి పదార్థాలతో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచేందుకు స్మూతీ తయారు చేయండి. మెంతులు, నువ్వులు, ధనియాలను కూడా రసంలో వేయొచ్చు. ఎందుకంటే, అవి ఇనుము, ముఖ్య పోషకాలతో నిండి ఉంటాయి. కాబట్టి రక్తహీనత రోగులకు సహాయపడతాయి. ప్రూనే జ్యూస్ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచే అద్భుత మొక్క ఆధారిత డ్రింక్. తిప్పతీగ కూడా రక్తహీనత సమస్యను దూరం చేస్తుందట.

సిట్రస్ జ్యూస్, విటమిన్ సి ఎక్కువగా ఉండే ఇతర ఆహారాన్ని అదే టైమ్‌లో ఐరన్ ఎక్కువగా తీసుకోవడం ద్వారా మీరు మీ శరీరంలో ఐరన్ గ్రహించే సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. ఆరెంజ్ జ్యూస్, ఇతర సిట్రస్ డ్రింక్స్‌లో విటమిన్ సి ఉంటుంది. ఇది మీ శరీరంలోని ఐరన్ గ్రహించడాన్ని మెరుగు పరుస్తుంది. బ్రోకలీ విటమిన్ సి కి మంచి మూలం.

గుండెనొప్పి వచ్చేముందు కనపడే లక్షణాలు

ఈ మధ్యకాలంలో హృదయ సంబంధిత సమస్యలు ఎక్కువై పోయాయి. ముఖ్యంగా మహమ్మారి వచ్చినప్పటి నుండి కూడా చాలా మంది హృదయ సంబంధిత సమస్యలతో సతమతమవుతున్నారు. ఏది ఏమైనా మనం తీసుకునే ఆహారం, సరైన జీవన విధానం బాగుంటే తప్పకుండా ఆరోగ్యం బాగుంటుంది.

హార్ట్ ఎటాక్ అనేది సాధారణంగా కార్డియో వాస్కులర్ సమస్య. విశ్వ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. పురుషులు మరియు మహిళలు కూడా హార్ట్‌ఎటాక్ సమస్యలతో బాధ పడుతున్నారు. అయితే పురుషులతో పోల్చి చూస్తే మహిళలకు ఈ సమస్య ఎక్కువగా వస్తాంది. వాళ్లలో సివియర్‌గా ఉంటుంది అని తెలుస్తోంది. అయితే పురుషుల్లో హృదయ సంబంధిత సమస్యలను డిటెక్ట్ చేయొచ్చు.

కానీ మహిళల్లో సమస్యను డిటెక్ట్ చేయడం కాస్త కష్టమే అని రిసెర్చర్లు అంటున్నారు. ముందుగా లక్షణాలను గుర్తించి మెడికల్ సపోర్ట్ తీసుకోవడంతో కొంత పర్వాలేదు అంటున్నారు నిపుణులు. అయితే ఈ రోజు మనం హృదయ సంబంధిత సమస్యల గురించి ఎన్ని విషయాలు తెలుసుకుందాం. ముఖ్యంగా మహిళల్లో వచ్చే హృదయ సంబంధిత సమస్యల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను చూస్తేద్దాం.

నిజంగా హృదయ సంబంధిత సమస్యలు చాలా సడన్‌గా వస్తాయి. దీని వల్ల కనుక్కోవడం కూడా కష్టంగా ఉంటుంది. అలానే మెడికల్ సపోర్ట్ కూడా ఉండదు. సాధారణంగా పురుషుల హృదయం కంటే మహిళలు హృదయం చిన్నగా ఉంటుంది. అలానే గుండెల్లో ఉండే వాల్వ్ చాలా సన్నగా ఉంటాయి. దీనితో పురుషుల్లో కంపేర్ చేసుకుంటే మహిళల్లో పది శాతం రక్తం తక్కువ పంపిణీ అవుతుంది. అదే విధంగా మహిళాలు ఎక్కువ ఒత్తిడికి కూడా గురవు తుంటారు. దీంతో పల్స్ రేటు పెరిగిపోతుంది.

అప్పుడు రక్తంని గుండె ఎక్కువ పంప్ చేస్తుంది. అదే ఒకవేళ పురుషుడు ఒత్తిడికి గురైతే బ్లడ్ ప్రెషర్ పెరుగుతుంది. అయితే బయోలాజికల్ పరంగా చూసుకున్నట్లయితే మహిళలు హృదయ ఆరోగ్యానికి మరింత శ్రద్ధ తీసుకోవాలి. ఎందుకంటే హార్ట్ ఎటాక్ ని ముందుగా గుర్తించడం కష్టం.

మహిళల్లో వచ్చే సమస్యలు: అయితే మహిళల్లో వచ్చే అనారోగ్య సమస్యల గురించి ఇప్పుడు చూద్దాం. మహిళలల్లో కార్డియో వాస్కులర్ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అలానే ఎంతో మెట్రియాసిస్, ఓవరీ డిసీజ్, డయాబెటిస్, హైబీపీ ప్రెగ్నెన్సీ సమయంలో రావడం లాంటి వాటి వల్ల హార్ట్ ఎటాక్ చాన్సులు ఎక్కువగా ఉంటాయి. ఆదే విధంగా మహిళలు హై బీపీ, హై బ్లడ్ షుగర్ లెవెల్స్, హై కొలెస్ట్రాల్ లెవెల్స్ స్మోకింగ్ అండ్ ఒబెసిటీ సమస్యలవే పురుషులలాగే ఎదుర్కోవల్సి వస్తుంది. కనుక పురుషులతో కంపేర్ చేసి చూస్తే మహిళల్లో హార్ట్‌ఎటాక్ సమస్యలు ఎక్కువ అవుతాయి.

మహిళలకి ఇబ్బంది ఉండదా: సాధారణంగా మనం సినిమాల్లో చూసినట్లయితే హార్ట్‌ఎటాక్ రాగానే చెస్ట్ పెయిన్ వస్తుంది ఎందుకంటే బ్లడ్ ఫ్లో గుండెలో తగ్గుతుంది. కానీ మహిళలకి హార్ట్‌ఎటాక్ సమయంలో చెస్ట్ పెయిన్ రాదు. ఇతర కొన్ని లక్షణాలు వాళ్ళలో కనిపిస్తాయి. దీని కారణంగా ట్రీట్మెంట్ చేయడం కూడా కష్టం అవుతుంది.

ఎందుకంటే లక్షణాలని గుర్తించలేరు కాబట్టి దీని కారణంగా మరింత ప్రమాదంగా మారుతుంది. కొందరు మహిళల్లో చెస్ట్‌లో నొప్పి ఉండే అవకాశం ఉంటుంది. హార్ట్ ఎటాక్ రావడానికి కొన్ని వారాల ముందు చెస్ట్ పెయిన్ వచ్చే అవకాశం ఉంటుంది. కానీ దానిని గుర్తించడం చాలా కష్టం. ఎందుకంటే చాలా తక్కువ మందిలో మాత్రమే ఈ లక్షణాన్ని మనం గుర్తించవచ్చు.

వయసు ప్రభావం: మహిళలు బాగా పెద్దవాళ్ళు అయినప్పుడు ఈ సమస్యలు వస్తాయి. ఈస్ట్రోజన్ లెవెల్స్ హృదయ సంబంధిత సమస్యలు రాకుండా చూసుకుంటాయి. 60 ఏళ్ళు వచ్చే సరికి ఈస్ట్రోజన్ లెవెల్స్ తగ్గుతాయి. దీని కారణంగా కార్డియో వాస్క్యులర్ సమస్యలు డెవలప్ అవుతాయి. పైగా ఆ వయసు చేరుకునేటప్పటికి డయాబెటిస్, హైబీపీ వంటి సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో హార్ట్ ఎటాక్ చాలా ప్రమాదకరంగా మారుతుంది.

మహిళల్లో హార్ట్ ఎటాక్ యొక్క లక్షణాలు : ఇక మనం మహిళల్లో హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు ఎలాంటి లక్షణాలు చూడొచ్చు అనేది చూస్తే పురుషుల్లో ఉండే లక్షణాలు మహిళల్లో కనపడవు. అయితే మహిళల్లో ఎలాంటి లక్షణాలను మనం గుర్తిందవచ్చు అనేది చూస్తే హార్ట్ ఎటాక్ సమస్య ఉంటే గుండె బాగా బరువుగా ఉన్నట్లు పించేసినట్లు అనిపిస్తుంది. అలానే చాలా అస్ కంఫర్టబుల్‌గా అనిపిస్తుంది. అదే విధంగా కొంచెం నొప్పి కూడా ఉంటుంది. చేతులు, మెడ, నడుము భాగాల్లో నొప్పులు వస్తాయి.

మెడ, చేతులు, నడుము ఇలా కొన్ని శరీర భాగాల్లో నొప్పి కలుగుతుంది. ఇవి హార్ట్ ఎటాక్ లక్షణాలు అవ్వచ్చు. అలానే కడుపు నొప్పి కూడా ఉంటుంది. ఏదో ఏనుగు మీద కూర్చున్నంత ఒత్తిడి పడింది అందే కచ్చితంగా అది హార్ట్ ఎటాక్ లక్షణం అని చెప్పొచ్చు. అలానే గుండెలో మంట, స్టమక్ క్యాన్సర్ లాంటి లక్షణాలు కూడా కనపడే అవకాశం ఉంటుంది.

ఈ మధ్య కాలం లో హృదయ సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. కాబట్టి మహిళలు అయినా పురుషులైనా చాలా జాగ్రత్తగా ఉండాలి. వీలైనంత వరకు హృదయానికి మేలు చేసే పద్ధతులు పాటించాలి. సరైన ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, ఒత్తిడి లేకుండా ఉండడం, సమాన బరువు ఉండడం, స్మోకింగ్, ఆల్కహాల్ వంటి వాటికి దూరంగా ఉండటం ఇలా తగినన్ని జాగ్రత్తలు తీసుకుంటే కచ్చితంగా ఆరోగ్యంగా ఉంటొచ్చు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా హృదయ సంబంధిత సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని మంచిగా జీవన విధానాన్ని పాటించి ఆరోగ్యంగా జీవించండి.

వంటింటి శుభ్రం కోసం వంటింట్లోనే తయారయ్యే స్ప్రే

చాలా మంది ఇళ్ళల్లో నిమ్మకాయల్ని వాడుతుంటారు. వీటిని వాడాక ఆ తొక్కల్ని పారేస్తుంటారు. కానీ, ఈ తొక్కలతో కిచెన్ సింక్, ఎన్నో వస్తువుల్ని క్లీన్ చేయొచ్చు.

నిమ్మకాయల వల్ల ఎన్నో లాభాలున్నాయి. నిమ్మరసం తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. నిమ్మకాయల్ని ముఖ్యంగా ఆహారంలో తీసుకోవడం వల్ల విటమిన్ సి అందుతుంది. అంతేకాదు, ఈ నీటిని తీసుకుంటే చాలా వరకూ ఆరోగ్య సమస్యలు కూడా తగ్గుతాయి. అయితే, వీటి తొక్కల్ని అలానే పారేయకుండా కొన్ని పనులకి వాడొచ్చు. అవేంటో తెలుసుకుందాం.

ఫ్రిజ్‌లో వాసన : ఫ్రిజ్‌లో అన్ని వస్తువులు పెడుతుంటాం. దాని వల్ల కొన్నిసార్లు ఫ్రిజ్ నుంచి వాసన వస్తుంటుంది. అలా కాకుండా ఉండాలంటే నిమ్మచెక్కని పెట్టండి. నిమ్మ తొక్కను ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఫ్రిజ్‌లోని వాసన చాలా వరకూ పోతుంది.

నోటి ఆరోగ్యానికి: నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. విటమిన్ సి నోటి పరుశుభ్రతని, దంత సంరక్షణని కాపాడుతుంది. అదే విధంగా, రక్తపోటుని తగ్గించడంలో కూడా నిమ్మతొక్క బాగా పనిచేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడు తుంది. దీనిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీని వల్ల గుండెకి మంచిది.

క్లీనింగ్ స్ప్రే : వాడిన నిమ్మతొక్కల్ని ఉపయోగించి క్లీనింగ్ స్ప్రే కూడా చేయొచ్చు. దీని వల్ల కిచెన్‌ని క్లీన్ చేయొచ్చు.

ఎలా చేయాలో చూద్దాం:

వాడిన నిమ్మ తొక్కల్ని చిన్నగా కట్ చేయండి. వీటిని స్ప్రే బాటిల్‌లో వేయండి. దానిలో అరకప్పు వైట్‌గా వెనిగర్ వేయండి. అందులోనే చెంచా ఉప్పు, డిష్ వాష్ లిక్విడ్ వేయండి. కొద్దిగా నీరు వేసి బాగా కలపండి. ఎలాంటి కెమెక్స్ లేని మంచి లెమన్ సెంటెడ్ క్లీనింగ్ స్ప్రే రెడీ అయినట్లే.

ఏమేం క్లీన్ చేయొచ్చంటే:

ఈ స్ప్రేతో ఫ్రిజ్, గ్యాస్ స్టౌ, మిక్సీ, కిచెన్‌లోని వస్తువులు, కిచెన్‌లోని గ్యాస్ కౌంటర్ టాప్, అన్ని వస్తువుల్ని శుభ్రంగా క్లీన్ చేయొచ్చు. ఈ స్ప్రేతో క్లీన్ చేయడం వల్ల మురికితో పాటు జిడ్డు కూడా పోతుంది. దీంతో క్లీన్ చేశాక నీటితో కూడా క్లీన్ చేయడం మంచిది.

బెల్లీ ఫ్యాట్‌కు మెంతులతో చెక్

పెరుగుతున్న బరువును తగ్గించుకోవడానికి చాలా మంది చాలా రకాల చర్యలు తీసుకుంటుంటారు. కొంతమంది జిమ్‌లల్లో గంటల తరబడి చెమటలు చిందిస్తుంటే, మరి కొంతమంది తినే ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ డైటింగ్ చేస్తుంటారు. అయినప్పటికీ చాలామందిలో నిరాశే కనిపిస్తుంటుంది.

అయితే బరువు తగ్గేందుకు మన వంట గదిలోనే అనేక ఔషధాలు ఉన్నాయన్న సంగతి చాలా తక్కువ మందికి తెలుసు. అయితే అలాంటి ఔషధాల్లో మెంతులు ఒకటి. మెంతులు తినడం ద్వారా బరువు సులభంగా తగ్గవచ్చు. మెంతి గింజల్లో అనేక పోషక లక్షణాలు ఉన్నాయి. అవి సూపర్ ఫ్యాట్ బర్నర్‌గా పనిచేస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు.

మెంతి గింజల్లో చాలా ఔషధ గుణాలు ఉన్నాయి. ఇందులో ఫైబర్, ఐరన్, విటమిన్ ఎ, డి పుష్కలంగా ఉన్నాయి. మీరు మెంతి గింజలను క్రమంగా ఉపయోగిస్తే బరువు సులువుగా తగ్గుతుంది. మెంతుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న కొవ్వును కరిగిస్తుంది. మెంతులు తినడం వల్ల డయాబెటిస్ రోగులకు చాలా ఉపయోగం కలుగుతుంది. షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతుంది.

మెంతి నీటితో ఎన్నో ఉపయోగాలు: బరువు తగ్గడానికి ఉదయం పరిగడుపున మెంతి నీటిని తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. రాత్రి వేళ నిద్రపోయే ముందు ఒక గ్లాసులో కొన్ని మెంతి గింజలు వేసి నాన బెట్టాలి. ఉదయాన్నే ఆ నీటిని తాగితే సరిపోతుంది. లేకపోతే మెంతులను నీటిలో మరిగించి తాగాలి. ఇలా చేస్తే శరీరంలోని కొవ్వు మొత్తం కరుగుతుంది. ఈ పానీయంలో జీరో కేలరీలే ఉంటాయి. దీంతోపాటు మెంతులు తింటే మలబద్ధకం సమస్య కూడా దూరమవుతుంది.

మెంతి టీ: తక్కువ కేలరీల టీ తాగాలనుకుంటే మెంతి టీ ఉత్తమం. ఈ టీ ప్రత్యేకత ఏమిటంటే బెల్లీ ఫ్యాట్ (బొడ్డు చుట్టూ కొవ్వు) ను తగ్గించే గుణాలు ఉన్నాయి. ఒక చెంచా మెంతులు, దాల్చిన చెక్క, కొద్దిగా అల్లం నీటిలో వేసి మరిగించి తాగాలి. ఇలా చేయడం వల్ల ఎక్కువగా ఫ్యాట్ బర్న్ అవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇలా ప్రతిరోజూ తాగితే బరువు కూడా తగ్గవచ్చు.

హెర్బల్ టీ: బరువు తగ్గడానికి మెంతుల్లో తేనె కూడా వాడవచ్చు. తేనె రోగనిరోధక శక్తిని పెంచేది. కావున మెంతులను నీటిలో మరిగించి తేనే కలిపి తాగవచ్చు. వాటికి కొంచెం నిమ్మరసం జోడిస్తే హెర్బల్ టీ లాగా అవుతుంది.

అడ్వకేట్ దుర్గాభవాని సేవలకు గౌరవ డాక్టరేట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ అడ్వకేట్, సమాజ సేవకులు గా పనిచేస్తూ, సమాజ సేవల్లో పేదలకు అండగా వస్త్ర దానం, అన్నదానం, కొంత ఆర్థిక సహాయం అందించడం, ఉచిత న్యాయ సహాయం చేస్తున్న యరంశెట్టి దుర్గాభవాని కు ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ అమెరికన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్. యరంశెట్టి దుర్గాభవాని ఈ గౌరవాన్ని అందుకున్నారు. చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ పర్యవేక్షణలో ఈ అవార్డ్ ఫంక్షన్ నిర్వహించారు. డాక్టర్. యరంశెట్టి దుర్గాభవాని మాట్లాడుతూ.. తనకు గౌరవ డాక్టరేట్ రావడానికి ఎంతగానో ప్రోత్సహించిన తన భర్త, తల్లితండ్రులు, అత్తమామలు,(ఫ్రెండ్స్ కే.అమ్ములు, విజయ్, సాయి కుమార్, ఉషారాణి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంతకుముందున్న మథర్ తెరెసా అవార్డ్ కూడా అందుకున్నానన్నారు. తన పిల్లలకు బంటిపల్లి కుషాల్ అజితేష్, త్రివుర కూడా మార్షల్ ఆర్ట్స్ లో నేషనల్ గోల్డ్ మెడల్స్ తో ఇంకా మరెన్నో అవార్డ్స్ అందుకున్నారని తెలిపారు. తాను సమాజ సేవలు ఇంకా విస్తరిస్తానన్నారు. ఈ సందర్భంగా డాక్టర్. యరంశెట్టి దుర్గా భావానిను అందరూ అభినందించారు.

సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్లు అందచేత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఏయూ సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్లు గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో ద్వారా అందజేయడం అభినందనీయమని ఏయూ సోషల్ వర్క్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ ఎస్ హరినాథ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఉదయం డిపార్ట్మెంట్ లో నిర్వహించిన కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సేవా తత్పరతతో జీవించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యం కావాలన్నారు. సమాజసేవే పరమావధిగా కృషి చేయాలన్నారు. అన్ని రంగాలలో సేవ చేసేందుకు తమ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దామన్నారు. విభిన్న స్వచ్ఛంద సేవా సంస్థలకు తమ విద్యార్థులను పంపించి ఇంటర్ షిప్ ద్వారా సుశిక్షితులు గా తయారు చేశామన్నారు. స్లమ్స్ లో, వృద్ధాశ్రమాలలో, షెల్టర్ హోమ్ లో, అనాథ శరణాలయాల్లో, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో, ప్రకృతి ఆధారంగా పంటలు పండించే అంశంలో ఇలా చాలా విషయాలలో తమ విద్యార్థులకు ఎన్జీవోల ద్వారా శిక్షణ పొందేందుకు సౌకర్యం కల్పించామన్నారు. తరగతి గదిలో విద్య ఎంత అవసరమో అంతా అందించడమే కాక, సమాజంలోనికి పంపించి అక్కడ సేవ కార్యక్రమాలు నిర్వహించడం కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. తమ విద్యార్థులు ఎక్కడకు వెళ్లినా సేవా తత్పరత కలిగి ఉండేలా కృషి చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ఏక్షన్ ఎయిడ్ ఫెలోషిప్ ప్రతినిధి కృష్ణకుమారి, సోషల్ వర్క్ విభాగం ప్రొఫెసర్ శోభశ్రీ తదితరులు మాట్లాడారు.

ఋణానుబంధం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ వృద్ధురాలి పేరు సామ్రాజ్యం, వయస్సు 66 సం.లు, ఈవిడకు ఇద్దరు కుమార్తెలు. ఊరు జాలరిపేట, విశాఖపట్నం. ఆమె చిన్న కుమార్తె హాస్పిటల్ కు అని చెప్పి ఆమెను గుంటూరులో వృద్ధాశ్రమంలో చేర్పించింది. వారితో గొడవ పడి అక్కడ నుండి వైజాగ్ వచ్చేసి ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఉండగా 2 టౌన్ పోలీస్ వారు ఏయూటీటీ సిబ్బందికి సమాచారం అందించగా, తీసుకొని వచ్చి ఏయూటీటీ ఉమెన్ షెల్టర్ లో ఆశ్రయం కల్పించాము. మతిమరుపు వలన ఊరు తెనాలి అని చెప్పింది. 20 రోజులు షెల్టర్ లో ఉంచి ఆమెకు మంచి భోజనం, వైద్యం అందించాక కోలుకొని తన కూతురు లక్ష్మి అని, పెద జాలరిపేటలో ఉంటుందని, అల్లుడు చంద్రరావు అని చెప్పింది. పెద జాలరిపేట వెళ్లి అక్కడ ప్రెసిడెంట్ గారిని కలిసి విషయం తెలియజేసాము. ఈరోజు ప్రెసిడెంట్ రాము అడ్రస్ కనుక్కొని చెప్పడంతో సామ్రాజ్యంను పెదజాలారిపేటలో ఆమె మనవడు సురేష్ కు అప్పజెప్పాము.

ప్రజల దీవెనలతో వైసీపీ గెలుపు ఖాయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్న నవరత్నాలు అందుకున్న ప్రతి గడప ప్రచారం తమకు అందిస్తున్న దీవెనలతో అఖండ మెజార్టీ దక్షిణంలో వైసిపి సాధించబోతుందని వాసుపల్లి గణేష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. దక్షిణ నియోజకవర్గంలో 27వార్డు 222 బూత్ కొంత భాగం ఉత్తర నియోజకవర్గం 24వ వార్డులో ఉండటంతో స్థానిక కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, 27వ వార్డు ఇన్చార్జి నీలాపు సర్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వాసుపల్లి ఎన్నికల ప్రచారం కోలాహలంగా జరిగింది. ముందుగా విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి బొత్సా ఝాన్సీ, దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లికి గజ మాల వేసి ఘన స్వాగతం పలికారు. అక్కడి ప్రసిద్ధ గాంచిన శ్రీ సిద్ధి వినాయక కాశీ విశ్వనాథ స్వామి విశాలాక్షి అమ్మవారి దేవాలయంలో పూజలు చేసి ప్రచారం మొదలు పెట్టారు. వర్షంలో కూడా ఆగని వాసుపల్లి ప్రచారంలో ప్రతి ఇంటా మహిళలు హారతులు ఇస్తూ పూల వర్షం కురిపించారు. జగనన్నకే మా ఓటు. .అంటూ వాసుపల్లి గణేష్ కుమార్ కు నీరాజనాలు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పై కురిపించే ప్రేమ.. తనపై చూపడం అదృష్టంగా భావిస్తున్నా నన్నారు. దక్షిణంలో వైసిపి జెండా ఆఖండ మెజార్టీతో ఎగురవేస్తామని, అలాగే బొత్స ఝాన్సీ ని కూడా తమ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ అందిస్తామని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. కార్పొరేటర్స్ సాడి పద్మా రెడ్డి మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గానికి, దక్షిణ నియోజక వర్గానికి సెంటిమెంట్ గా ఈశాన్యంగా ఉన్న 24వ వార్డు నుండి వాసుపల్లి గణేష్ కుమార్ కి తమ బూత్ నుండి 90శాతం ఓటింగ్ అందిస్తామని తెలిపారు.

ఉద్యోగులకు మేలు చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి దే

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ ఉద్యోగులు సంక్షేమ సలహాదారు యస్.చంద్రశేఖర్ రెడ్డి పత్రికా సమావేశం లాసన్స్ బే కాలనీలో గల బొత్స ఝాన్సీ ఎన్నికల కార్యాలయం లో మంగళవారం జరిగింది.

ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి అని అడిగాం. ఆయన రెగ్యులర్ చేస్తను అనలేదు అన్నారు. వైసిపి మేని ఫేస్టో లో చెప్పిన హామీలు అమలు చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదే. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో గెలుపు కోసమే మేని ఫెస్టో ప్రకటించడం అనవాయితీగా వస్తున్నది. వైసిపి ప్రభుత్వం మాత్రమే పూర్తి స్థాయిలో హామీలు అమలు చేసింది. ఉద్యోగులకు టీడీపీ హయాంలో ఇళ్ళ స్థలాలు ఇవ్వలేదు. వైసిపి మేని ఫేస్టో లో 40 శాతం ధరకే ఉద్యోగులకు ఇళ్ళ స్థలాలు ప్రకటించారు.

రెండు డి ఎలు జూన్, జూలై లోపు ఇస్తున్నారు. 11 పి ఆర్ సి కింద ఐ ఆర్ 20 శాతం ప్రకటించారు. సెలవులు, వైద్య భత్యం కూడా క్లియర్ చేసేలా ఉత్తర్వులు ఇచ్చారు. 12 పీ ఆర్ సి రిపోర్ట్ కూడా అమలు కానుంది. ఉద్యోగులు, పెన్స్ నర్లను చంద్ర బాబు నాయుడు ఎంత రెచ్చగొట్టినా నమ్మే స్థితిలో లేరు. టీడీపీ హయాంలో మహిళా ఉద్యోగులకు హింసించిం చారు అని మండి పడ్డారు. ఉద్యోగులు చంద్ర బాబు నాయుడు మాటలు నమ్మరు. సంపద సృష్టిస్తాను అంటున్నారు. చంద్ర బాబు నాయుడు అధికారం కోసమే ఇలా అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు, ఉద్యోగులు వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులకు సీ పి ఎస్ రద్దు హామీ నెరవేరలేదు కదా అని ప్రశ్నించగా, కమిటీలు సిఫారసు మేరకు జి పీ ఎస్ ప్రకటించారు అని ఆయన గుర్తు చేశారు.

నర్సీపట్నం ఆర్డీవో పై చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు డిమాండ్ చేశారు మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న పోస్టల్ బ్యాలెట్ బూతల దగ్గర వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి అవమానకరంగా ఉందని అన్నారు పోలింగ్ ఏజెంట్లకు ఇచ్చే పత్రాలపై ఆర్ ఒ సంతకాలు పెట్టకుండా ఇచ్చేసారు అని అన్నారు ఈ విషయం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మీనా కి ఫిర్యాదు చేయగా అయన వెంటనే స్పందించి ఆర్ డి ఒ ను మందలించడం జరిగింది అని చెప్పారు పైగా పోలింగ్ బూత్ లలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తిరుగుతున్నారు అని నర్సీపట్నం సిఐ కి ఫిర్యాదు చేయగా వెంటనే సిఐ పోలింగ్ బూతులు వద్దకు వచ్చి పరిశీలించారు ఏజెంట్లకు ఇచ్చే పత్రాలు పైన ఆరో సంతకం పెట్టకుండా ఇచ్చారు అని చెప్పగా అయన కూడా ఇది పద్ధతిగా లేదు అని అన్నారు నర్సీపట్నం ఆర్డిఓ జగన్ రెడ్డికి భయపడుకున్నారా లేకపోతే అమ్ముడుపోయారా అర్థం కావడం లేదని అన్నారు.

వైసిపి నుండి నాకు నా కొడుకు కి ఆఫర్స్ ఇచ్చారు.డబ్బులు ఖర్చు చేసి గెలిపిస్తాం అని నాకు కూడా ఆహ్వానం ఇచ్చారు అని చెప్పారు.

నా రక్తం లో ఉన్నది పసుపు రంగు మాత్రమే అందుకే నేను వైసిపి ఇచ్చిన అవకాశాన్ని తిరస్కరించాను. నాకు రాజకీయంగా జనం ఇచ్చిన తెలుగుదేశం పార్టీని పీడే ప్రసక్తి లేదని అన్నారు. వై నాట్ 175 అని గంభీరంగా పలికే జగన్ రెడ్డి ఇప్పుడు స్వరం హీనంగా వినపడుతుందని అన్నారు

జగన్మోహన్ రెడ్డి కి ఓటమి భయం మొదలైంది.

వైసిపి కి సమాధి కట్టాలని అన్ని వర్గాల ప్రజలు నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు.

ఉద్యోగులు ప్రభుత్వం కి వ్యతిరేకంగా ఓటు వేస్తున్నారని పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించడం లేదని అన్నారు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో నర్సీపట్నం రిటర్నింగ్ అధికారి వ్యవరిస్తున్న తీరు సరికాదు.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నర్సీపట్నం రిటర్నింగ్ అధికారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చాలా ప్రమాదకరం అయింది.ఈ చట్టం వలన ప్రజల ఆస్తుల కి రక్షణ కరువు అవుతుంది అని చెప్పారు బొత్స సత్యనారాయణకి మతి స్థిమితం కోల్పోయారు అని అన్నారు ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ పై ప్రజలు అబద్ధాలు చెప్పున్నారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులు కావాలి. కూటమి ఎజెండా అభివృద్ధి, వైసీపీ ఎజెండా దోపిడీ అని మోదీ అన్నారు.

తల్లిని చెల్లిని చూడలేని జగన్ రాష్ట్ర ప్రజలను ఎం ఉద్ధరిస్తారు అని ప్రశ్నించారు ప్రజలు త్వరలో జరగనున్న ఎన్నికలలో ఆలోచించి ఓటు వేసి జగన్ రెడ్డి కి బుద్ధి చెప్పాలని అన్నారు. సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి పాల్గొన్నారు.

పాడేరులో అల్లూరి సీతారామరాజుకు ఘనంగా నివాళులు అర్పించిన బీజేపీ నేతలు

పాడేరు, (విశాఖ సమాచారమ్): స్వాతంత్ర్య సమర యోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా మంగళవారం పాడేరు మండలం నక్కలపుట్టలో పెనుమూక రవికుమార్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి నరేంద్ర ప్రకాష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గిరిజన పక్షాన పోరాటం చేసి గిరిజన ప్రజలు కు అండగా ఉన్న మహా వీరుడు అని ఆయన సేవలు కొనియాడారు, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో స్వాతంత్ర్య పోరాటం చేసి అసువులు బాసిన అల్లూరి ఆశయాలు కోసం ప్రతి పౌరుడు పని చెయ్యాలని కోరారు, గిరిజన ప్రాంతాల్లో అల్లుడు పార్కు కోసం కోట్ల రూపాయల తో రాజేంద్రపాలెం,మంప, అల్లూరి సీతారామరాజు పార్కు, లంబసింగి లో ఆయన మెమొరియల్ మ్యూజియం నిర్మాణం అవుతుంది అని అల్లూరి సీతారామరాజుకి జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చిన ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అని తెలిపారు ఆయన స్ఫూర్తితో ప్రజలు నడుచుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ నాయకులు చక్రవర్తి, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షు రాలు విజయ లక్ష్మి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లకే స్వాతి, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పెనుమాక చంద్రిక, బీజేపీ నేత లకే అబ్బాయి దొర, యువమోర్చా నాయకులు సుజిత్ కుమార్ దులపల్లి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ నూకంబిక అమ్మవారి నెల పండుగ మహోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి గా పేరుగాంచిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవాలలో భాగంగా మంగళవారం నెల పండుగ సందర్భంగా అమ్మవారి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనకాపల్లి పరిసర ప్రాంతాల నుండి తండోపతండాలుగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని ముడుకులు మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తమ కుటుంబాలను చల్లగా కాపాడాలని కోరుకున్నారు. ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్ భక్తులకు ఇటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకున్నారు.

డెత్ సర్టిఫికెట్

ఉన్నతోద్యోగం చేసి పదవీ విరమణ చేసిన ఒక వ్యక్తి అప్పటివరకు తాను నివసించిన అధికారిక నివాసం నుంచి ఒక కాలనీ లోని తన స్వంత ఇంటిలోకి మారాడు. తాను పెద్ద ఉద్యోగస్థుడినని అహంభావం మెండుగా ఉన్నవాడు. ప్రతిరోజూ ఆ కాలనీలో ఉన్న పార్క్ లో సాయంత్రపు నడకకు వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న ఎవరితోనూ మాట్లాడేవాడు కాదు కనీసం వారివంక చూసేవాడు కూడా కాదు. వారంతా తన స్థాయికి తగినవారు కాదనే భావన అతడికి మెండుగా ఉంది.

ఒకరోజు అతడు పార్క్ లోని బెంచ్ పై కూర్చుని ఉండగా మరో వృద్ధుడు వ్యక్తి వచ్చి పక్కన కూర్చుని సంభాషణ ప్రారంభించాడు. ఈ వ్యక్తి మాత్రం ఎదుటివ్యక్తి చెప్పే మాటలను ఏమాత్రం విలువ ఇవ్వకుండా తాను నిర్వర్తించిన ఉద్యోగం, హోదా గురించి, తన గొప్పతనం మాత్రమే చెప్పేవాడు. తన వంటి ఉన్నత స్థాయి వ్యక్తి గతిలేక స్వంత ఇల్లు ఉన్నందుకు ఈ కాలనీ ఉంటున్నట్లు చెప్పుకున్నాడు. కొన్ని రోజుల పాటు ఇలా కొనసాగింది. ఆ ముసలాయన మాత్రం ఓపిగ్గా వినేవాడు. ఒక రోజు ఆ వృద్ధుడు నోరు విప్పాడు.

"చూడు నాయనా! విద్యుత్ బల్బు లు వెలుగుతున్నంత వరకే వాటికి విలువ, అవి మాడిపోయిన తరువాత అన్నీ ఒకటే. వాటి రూపం, అవి అందించిన వెలుగులు అన్నీ మరుగున పడిపోతాయి. నేను ఈ కాలనీలో ఐదు సంవత్సరాల నుండి నివస్తున్నాను, నేను రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడిగా సేవలు అందించానని ఎవ్వరికీ చెప్పలేదు ఇప్పటిదాకా.

అంతే .. ఆ అహంభావి మొహంలో రంగులు మారాయి.

ఆ పెద్ద మనిషి కొనసాగించాడు. "నీకు కుడి పక్కన దూరంగా కూర్చుని ఉన్న ఆ వర్మ గారు భారత రైల్వే లో జనరల్ మేనేజర్ గా ఉద్యోగం చేసి రిటైర్ అయ్యారు. ఎదురుగా నిలబడి నవ్వుతూ మాట్లాడుతున్న రావు గారు ఆర్మీలో లెఫ్టినెంట్ జనరల్ గా ఉద్యోగ విరమణ చేశారు. ఆ మూలగా తెల్లటి బట్టల్లో ఉన్న శివ గారు ఇస్రో చైర్మన్ గా సేవలు అందించారు. ఈ విషయం ఆయన ఎవరితోనూ చెప్పుకోలేదు. నాకు తెలిసిన విషయం నీకు చెబుతున్నాను"

"మాడిపోయిన బల్బ్ లు అన్నీ ఒకే కోవకు చెందినవని ముందే చెప్పాను కదా. జీరో, 10, 20, 40, 60,100 వాట్ల ఏ బల్బ్ అయినా అవి వెలుగుతున్నంత వరకే వాటి విలువ. ఫ్యూజ్ పోయి మాడిపోయిన తరువాత వాటి కి చెందిన వాట్, అవి విరజిమ్మిన వెలుగులకు విలువ ఉండదు. అవి మామూలు బల్బ్, ట్యూబు లైట్, లెడ్, సి. ఎఫ్. ఎల్., హాలోజెన్, డెకోరేటివ్ బల్బ్.. ఏది అయినా ఒకటే.

అందుకే నీతో సహా మనమందరము మాడిపోయిన బల్బ్ లమే.

ఉదయిస్తున్న సూర్యుడు, అస్తమిస్తున్న సూర్యుడు ఒకేలా అందంగా ఉంటారు. అయితే ఉదయిస్తున్న సూర్యుడికి అందరూ నమస్కారం చేస్తారు, పూజలు చేస్తారు. అస్తమిస్తున్న సూర్యుడికి చేయరు కదా! ఈ వాస్తవాన్ని మనం గుర్తించాలి.

మనం చేస్తున్న, ఉద్యోగం, హోదా శాశ్వతం కాదని తెలుసుకోవాలి. వాటి కి విలువ ఇచ్చి అవే జీవితం అనుకుంటే.. ఏదో ఒక రోజు అవి మనలను వదలి పోతాయనే వాస్తవాన్ని గుర్తించాలి.

చదరంగం ఆటలో రాజు, మంత్రి.. వాటి విలువలు ఆ బోర్డు పై ఉన్నంత వరకే.. ఆట ముగిసిన తరువాత అన్నింటినీ ఒకే డబ్బా లో వేసి మూత పెడతాము.

ఈ రోజు నేను సంతోషంగా ఉన్నానని భావించు, ముందు ముందు కూడా సంతోషంగా ఉండాలని ఆశించు..

మన జీవితంలో ఎన్ని సర్టిఫికట్లు పొందినా.. చివరికి అందరూ సాధించే సర్టిఫికెట్ ఒకటే..

అదే డెత్ సర్టిఫికేట్.

జస్టిస్ ఎన్.వి.రమణ

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో కన్నంపేట గ్రామం కి చెందిన వివాహిత కంచరపాలెం వద్ద జరిగిన ప్రమాదంలో అక్కడకి అక్కడే మృతి చెందింది. వివరాలు ఈ ప్రకారం ఉన్నాయి రావికమతం మండలం కన్నం పేట గ్రామం కి చెందిన బుసలా వీరు నాయుడు భార్య ఉషారాణి వేప గుంట సమీపంలో గల సుజాత నగర్ లొ కాపురం ఉంటున్నారు.వీరు ఆదివారం రాత్రి టీచ్ దగ్గర జరిగిన పుట్టినరోజు వేడుకలు కు హాజరై ద్విచక్ర వాహనం పై తిరుగు ప్రయాణం లో కంచరపాలెం వద్ద వెనుక వస్తున్న వాహనం తగలడం తో ఉషారాణి వెనక్కి పడిపోవడం తో తీవ్ర రక్త స్రావం కావడం తో అక్కడకి అక్కడే మృతి చెందిది. ఈ సంఘటన పై కంచరపాలెం పోలీస్ వారు కేస్ నమోదు చేసి మృత దేహం ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్ కి తరలించడం జరిగింది. మృతురాలు ఆల్తారింటి వారు, పుట్టింటి వారు ఒకే ఊరు కావడం తో కన్నం పేట గ్రామం లొ విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఈ నెల 18న గ్రీన్ క్లబ్ అనకాపల్లి దశాబ్ది వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి గ్రీన్ దశాబ్ది వేడుకలు ఈ నెల 18వ స్థానిక గాంధీ నగరం లైన్స్ క్లబ్ హాల్లో సాయంత్రం నాలుగు నుండి తొమ్మిది గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకుడు కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పిచ్చుకల సంతతి పరిరక్షణలో భాగంగా ధాన్యపు కుంచెలు తయారీ పై శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు . కార్యక్రమానికి హరిత వికాస్ ఫౌండేషన్ తునికి చెందిన ఏశ్రాంతి హిందీ ఉపాధ్యాయులు పోలుపర్తి దాలినాయుడు హాజరవుతారన్నారు గ్రీన్ క్లబ్లో 70 వసంతాలు నిండిన పర్యావరణ చైతన్య వంతులకు వజ్రోత్సవ వేడుకుల ఆత్మీయ సత్కారం, గ్రీన్ క్లబ్ తరుణీమణులకు ఉల్లాసంగా ఉత్సాహంగా పలు పోటీలు నిర్వహిస్తామన్నారు. వివిధ రకాల పర్యావరణహిత స్టాల్స్ ప్రదర్శన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీధర్ తెలిపారు . పర్యావరణ ప్రియులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించిన సాధారణ పరిశీలకులు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్డ పరిశీలించారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, అరకు పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ తో కలసి మంగళ వారం సందర్శించారు. ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ఓటర్లకు అందుతున్న సహకారం, బాలిలో ఓటరు పేరు ఉన్నది లేనిది తనిఖీ చేశారు. అక్కడ నుండి పోలింగ్ కేంద్రం లోని పోలింగ్ సరళి, బ్యాలెట్ పేపర్లు, కవర్లు పంపిణీ, బ్యాలెట్ బాక్స్ ఏర్పాటును నిశితంగా గమనించారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులతో మాట్లాడి వసతుల కల్పనపై ఆరా తీశారు. ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద ఏర్పాట్లు సక్రమంగా, సౌకర్యంగా ఉన్నట్లు తెలపడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వివిధ శాఖల ఉద్యోగులు వినియోగించుకోవాలని పరిశీలకులు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కె.హేమలత, తదితరులు పాల్గొన్నారు.

వినూత్న రీతిలో అళ్ల ఎన్నికల ప్రచారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా మలసాల భరత్ ను పార్లమెంట్ అభ్యర్థిగా బుడి ముత్యాల నాయుడును ప్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించ వలసిం దిగా కోరు తూ 81 వ వార్డులో పార్టీ అనకాపల్లి అధికార ప్రతినిధి అళ్ల నాగేశ్వరరావు స్టార్ కాంపైన్ లో భాగంగా. మోటార్ బైక్ పై వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వృద్ధులకు మహిళలకు ఓటర్ నమూనాపై అవగాహన కలి గిస్తూ ఈవీఎం ఓటు వినియోగించుకునే విధానం పట్ల అవగాహన కలిగిస్తు న్నారు. జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన సంక్షేమ పథకాల క్యాలండర్ ఓటరులకు అందించి వైసిపికి విజయం చేకూర్చాలని అభ్యర్థిస్తున్నారు. 81 వ వార్డ్ కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు లు ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని వివరించారు. వినూత్న రీతిలో అళ్ల ప్రచారం ప్రజలు నాకట్టుకుంటుంది.

సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): సాధారణ ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమని ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్డ అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూక్ష్మ పరిశీలకుల ఓరియంటేషన్ ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ రహస్యంగా, ప్రశాంతంగా జరగాలని అన్నారు. ఓటరు తప్పించి పోలింగ్ కేంద్రాలలో ఎవరిని అనుమతించ రాదన్నారు. పోలింగ్ జరిగిన చోట ఎక్కడైనా హింసాత్మక ఘటనలు జరిగితే ప్రిసైడింగ్ అధికారికి, పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు.

పోలింగ్ లో ఇబ్బందులు ఎదురయితే నేరుగా తనకు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని అన్నారు. పోలింగ్ రోజున మాక్ పోలింగ్, పోలింగ్ ముగింపు అతి ముఖ్యమని చెప్పారు. రాజకీయ పార్టీలు 100 మీటర్ల దూరంలో ఎటువంటి ప్రచారం చేయడం నిషేధమని అన్నారు. ఓటరు మాత్రమే ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి రావాలని, ఇతరులు ఎవరిని లోపలకు అనుమతించరాదని స్పష్టం చేశారు. నియమించిన పోలింగ్ ఏజంట్లు ఉదయం 5గం లకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికలు అధికారి, అరకు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ

పార్టీలు 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ప్రచారం చేసుకోవచ్చని వెల్లడించారు. పోలింగ్ రోజు ఉదయం గం.5.30లకు ఖచ్చితంగా మాక్ పోలింగ్ ను జనరల్ ఏజెంట్ల సమక్షంలో నిర్వహించాలన్నారు. ఉదయం 7 గం. ల సమయానికి పోలింగ్ మొదలు కావాలని, మాక్ పోలింగ్ సర్టిఫికెట్ తీసుకోవాలి స్పష్టం చేశారు. ఎవరైనా నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఓటుహక్కు ప్రశాంతంగా వినియోగించుకునే విధంగా మహిళలకు, పురుషులకు వేరు వేరుగా క్యూలు ఏర్పాటు చేయాలన్నారు. పారదర్శకంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డు చూపించి ఓటు హక్కు వినియోగించుకోనేందుకు అవకాశం కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద డ్రైయింకింగ్ పోలీస్ ఫోర్స్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఉంటుందన్నారు. సి ఆర్ సి పూర్తి అయిన వెంటనే పోలింగ్ సీల్ చేయాలని, మైక్రో అబ్జర్వర్ల రిపోర్ట్ పూర్తి చేయాలని తెలిపారు. మార్క్ కాపీ ఆధారంగా ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లో ఉన్న ఆఖరి వ్యక్తి ఓటు వేసిన తరువాత పోలింగ్ ముగించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు మాత్రమే మొబైల్ ఫోన్ వాడేందు అవకాశం ఉందని చెప్పారు.

12 మే పోలింగ్ సామాగ్రి పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్, వీడియో గ్రాఫ్ చిత్రీకరణ ఉంటుందని ఎన్నికల పోలింగ్ సరళి, నిర్వహణ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షణ ఉంటుందని వెల్లడించారు.

పోలింగ్ కేంద్రాల్లో ఫోటో , వీడియో గ్రాఫ్, సెల్ఫీ లు నిషేధమని ఆయన ఆదేశించారు. మాక్ పోలింగ్ నుంచి పోలింగ్ ముగింపు వరకు నిర్వహించాల్సిన ప్రక్రియను పవర్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ అవగాహన కల్పించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను అనుసరించి ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంటు సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ శోభిక, ఎన్నికల మైక్రో అబిజర్వర్ ల నోడల్ అధికారి జె.ఎల్.ఎన్.మూర్తి, సూక్ష్మ పరిశీలకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం వైసిపినే గెలిపించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని చిన్న వీధి తాకాసి వీధి లలో 84 వార్డు వైసిపి ఇన్చార్జ్ కొరుకొండ రాఘవ ఆధ్వర్యంలో. మంగళ వారం జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ఇంటింట ఎన్నికల ప్రచారం కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. భరత్ కుమార్ కు మహిళలు పూల వర్షంతో అడుగడు గున హారతులు ఇచ్చి, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చారని. మహిళలకు మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని ఆయన తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే అనకాపల్లి నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి నాయకులు, మందపాటి జానకిరామరాజు,డాక్టర్ రమ్మూర్తి, గాడిమాదురి నాయుడు, నుదురు టిపాటితాజ, ఏడువకుల నారాయణ, కన్నా, క్రాంతి కుమార్,పి వెంకట్ రాజు, గ్రంధి రాజేష్, నక్క నరేష్, కేతిరెడ్డి ప్రసాద్, కొణతాల సత్తిబాబు, ఆర్రెపు కామేష్, సాయినాథ్, గొల్లపల్లి సుబ్బారావు, ఈశ్వరరావు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాకాసి వీధి నూకాంబికను దర్శించుకున్న కొణతాల

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి లో ప్రసిద్ధి చెందిన తాకాసి వీధి శ్రీ నూకాంబిక అమ్మవారి నెల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ వారు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తాకాశి రాజేష్ ,తాకాశి కన్నబాబు ,తాకాశి చందు, తాకాశి వీధి పెద్దలు యూత్, యువకులు, మహిళలు పాల్గొన్నారు,

శుద్ధ భక్తికి ముగ్ధుడైన పూరి జగన్నాథుడు

'బంధు మహంతి' అతని భార్య, ఇద్దరు మగపిల్లలు భోజనం చేయక 2 రోజులు అయ్యింది.

వర్షాలు లేక , కరువుకు బలి అయిన పేద కుటుంబం అతనిది.

ఒడిషాలోని కటక్ మరియు బాలాసోర్ మధ్య వున్న జాజ్పూర్ లో భిక్షమెత్తుకొని, వచ్చిన కొంత అన్నాన్ని పిల్లలకు పెట్టి తాను, తన భార్య ఇంకా మిగిలివున్న చెట్ల యొక్క ఆకులు తింటూ బ్రతుకుతున్నాడు బంధు మహంతి.

భార్య కంట తడిపెట్టినప్పుడల్లా బంధు ఇలా అనేవాడు "ఏడవకు. నాకు పూరి నగరంలో ఒక ధనవంతుడైన స్నేహితుడున్నాడు. చాలా మంచివాడు. ఎవరు ఏ సహాయం అడిగినా అతను కాదనడు. మనకూ అతను సహాయం చేస్తాడులే!"

ఒకరోజు అతని భార్య "మనం మీ స్నేహితుడి దగ్గరికెళ్ళి మన దీనావస్థను చెప్పుకొందాం. ఇంకా ఆలస్యం చేస్తే పిల్లలు చనిపోతారు."

అంటే బంధు మహంతి భార్య పిల్లల్ని తీసుకొని 144 కి.మీ. దూరం లో వున్న పూరి నగరానికి బయలుదేరాడు. మధ్య దారిలో అడవి వస్తుంది.

1530 వ సంవత్సరం లో నాలుగు రోజులు కాలినడకన ప్రయాణించి బంధు మహంతి పూరి నగరం చేరాడు. రాత్రి అయ్యింది.

"నువు నా స్నేహితుడు నిద్ర పోతుంటాడు. నిద్రా భంగం చేయడం మంచిది కాదు. ఉదయం ఆయన ఇంటికి వెళదాం!" అన్నాడు బంధు.

అమె నరే అంటూనే "ఇపుడు పిల్లలకు తినడానికేమీ లేదు. వాళ్లు ఆకలికి ఏడుస్తున్నారు"అని అంటే అపుడు బంధు "చూడు, మనం ఇపుడు పూరి జగన్నాథుడి మందిర ప్రాంగణంలోవున్నాం. గుడి తలుపులు మూసేసారు అయినా ఒకసారి ఆ తలుపులనే చూసి వద్దాం!" అంటూ భార్యా పిల్లల్ని తీసుకొని ద్వారం బయటే నిలబడి కృష్ణ భగవానుడిని ప్రార్థించాడు.

ఆరాత్రి అతను చేసిన ప్రార్థన ఎంత గొప్పదంటే సమస్త పురాణాల సారమంతా అందులో వుంది.

"ప్రభూ, నేను నీ భక్తుడిని. నీవు తప్ప నాకు ఎవరు దిక్కు? నేను కటిక పేదవాడిని. నేను ఆకలితో వున్నాను. అయినా నాకు బాధ లేదు. కానీ నా భార్య , పిల్లలు ఆకలితో మరణిస్తారేమో. నేను ఇన్ని రోజులూ నా భార్యకు 'నాకో స్నేహితుడున్నాడు, అతను మనకు సహాయం చేస్తున్నాడు' అని చెపుతూ వస్తున్నాను. కానీ అమెకు తెలియదు నీవే ఆ స్నేహితుడవని. ఇపుడు వాళ్ళ ఆకలి తీరలేదు. ఏ సహాయం అందలేదు అనుకో, ఆమెకు నీవు వున్నావు అనే విశ్వాసం పోతుంది. నేనది భరించలేను. నా మాటలు నమ్మి నీమీద నమ్మకం పెట్టుకొన్న ఆమెను నిరాశ పరచొద్దు. నీవు వున్నావు, నీవు ఇదంతా చూస్తున్నావు. ఇది నా నమ్మకం. ఆతరువాత నీ ఇష్టం!"

తిరిగి వచ్చి ఆలయ ప్రాంగణంలో కుండల్లో పెట్టిన నీరు త్రాగి అక్కడే పడుకొన్నారు.

మధ్యరాత్రి అయ్యింది. ఒక వ్యక్తి వచ్చాడు. ఆయన బ్రాహ్మణ రూపంలో వున్నాడు. బంధు మహంతి భార్య కళ్ళు మూస్కొన్నది కానీ నిద్రపట్టలేదు. చిన్నగా చప్పుడైతే లేచి కూర్చొంది. ఆ బ్రాహ్మణుడు ఒక పెద్ద పళ్ళెంలో కమ్మని పదార్థాలను అమె ముందు పెట్టాడు.

అమె భావోద్వేగంతో పళ్ళెం అందుకొన్నది. ఆయన వెళ్ళిపోయాడు. అమె బంధును, పిల్లల్ని నిద్రలేపి 'ఒక బ్రాహ్మణుడు వచ్చి ఇది ఇచ్చిపోయాడు' అని చెప్పింది.

బంధు అన్నాడు 'నేను చెప్పాను కదా, నా స్నేహితుడు చాలా మంచివాడు అని. అతనే పంపివుంటాడు'

ఆ రాత్రి జగన్నాథుడే స్వయంగా అందించిన ఆహారాన్ని ఆ పేద భక్త కుటుంబం సంతోషంగా తిని, ఆ పళ్ళాన్ని కడిగి గుడ్డ సంచిలో పెట్టి నిద్ర పోయారు.

కథ అయిపోయిందా ? లేదు ! ఇపుడు మొదలౌతుంది.

తెల్లవారింది. జగన్నాథ దేవాలయం అర్చకులు మందిరం తలుపు తెరచి , స్వామి విగ్రహానికి నీళ్ళతో అభిషేకించి, అలంకరించబోతుంటే అక్కడుండాల్సిన బంగారు పళ్లెం లేదు. నిమిషాల్లో వార్త అందరికీ తెలిసిపోయింది.

ఇంతలో ఆలయంలో పనిచేసే ఒక వ్యక్తి బంధు దగ్గర బంగారు పళ్ళెం వుండటాన్ని చూసి, అధికారులకు చెప్పాడు.

వాళ్ళు అర్చకులతో కలిసివచ్చి బంధును పట్టుకొని కొట్టడం మొదలుపెట్టారు.

బంధు ఏమీ మాట్లాడటం లేదు. కళ్ళు మూసుకొని దెబ్బలు తింటూనే మనసులో 'ప్రభూ! నేను దొంగను అని వీళ్లు నన్ను కొట్టినంతమాత్రాన,నీపై నాకున్న నమ్మకం పోతుందా? నీవు వున్నావు, ఇదంతా చూస్తున్నావు!'అని జగన్నాథుడైన కృష్ణుడితో అంటున్నాడు.

అతని భార్య మాత్రం ఏడ్చుకొంటూ 'ఆయన్ని కొట్టకండి. ఆయనకు ఏమీ తెలియదు. నిన్నరాత్రి ఒక బ్రాహ్మణుడు వచ్చి ఈపళ్ళెంలో నాకు ఆహారం ఇచ్చి వెళ్ళిపోయాడు. మేము దొంగలం కాదు' అని అంటూన్నా వాళ్ళు వదలట్లేదు.

బంధును తీసుకెళ్లి జైల్లో పెట్టారు. ఆలయప్రాంగణంలో ఒక చెట్టు క్రింద ఏడ్చి ఏడ్చి పిల్లలను గుండెలకు హత్తుకొని బంధు భార్య సొమ్మసిల్లి పడిపోయింది.

రాత్రి అయ్యింది. పూరి నగరంలోవున్న అప్పటి రాజు ప్రతాప రుద్రుడికి మధ్యరాత్రి ఒక కల వచ్చింది. "అక్కడ నా భక్తుడు చెఱసాలలో బాధపడుతుంటే, ఇక్కడ నీవు హాయిగా నిద్రపోతున్నావా ? అతను నాకు నిజమైన భక్తుడు. అతను నిరపరాధి. అతనికి బంగారు పళ్ళెంలో ఆహారాన్ని ఇచ్చింది నేనే!" అని స్పష్టంగా ఎవరో చెప్పారు.

ఆయన కాక ఇంకెవరు చెప్పివుంటారు?

ఆ క్షణమే ప్రతాపరుద్రుడు జగన్నాథ మందిరానికి వెళ్ళి, అధికారులందరినీ రమ్మని ఆదేశించాడు.

బంధు భార్య గురించి అక్కడివారు రాజుకు చెప్పారు.

వారిని అక్కడికి తీసుకురండి అని చెప్పి , స్వయంగా ప్రతాపరుద్ర రాజే జైలు గదికి వెళ్ళి , తాళాలు తీయించాడు.

ఆ తరువాత ఆయన చేసిన పని అక్కడున్నవారిని దిగ్భ్రాంతికి గురిచేసింది.

ఒడిషా మహారాజు అయిన ప్రతాప రుద్రుడు, బంధు మహంతి కాళ్ళకు సాష్టాంగ ప్రమాణం చేసాడు.

అంతే కాదు, అక్కడికక్కడే బంధు మహంతిని పూరి జగన్నాథ మందిరపు వంటశాలకు ప్రధాన వంటవాడిగా నియమించాడు. అదొక్కటే కాదు, బంధు మహంతి కుటుంబానికి జగన్నాథ దేవాలయం యొక్క ప్రధాన వంటవాళ్ళుగా శాశ్వత హక్కులు కల్పించాడు.

ఇప్పటికీ బంధు మహంతి కుటుంబమే 494సంవత్సరాలుగా జగన్నాథ దేవాలయంలో వంటపనిని నిర్వహిస్తున్నారు.

అంటిపేట పంచాయతీ నుంచి 20 టీడిపి కుటుంబాలు వైసీపీలో చేరిక

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): సీతానగరం మండలం పరిధిలో గల అంటిపేట పంచాయతీ నుంచి పలు టిడిపి కుటుంబాలు నేడు క్యాంప్ కార్యాలయంలో స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు సమక్షంలో పార్టీ కండువాలు వేసుకుని వైసీపీలో చేరడం జరిగినది. వారందరికీ ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి అందరూ కలిసి కట్టుగా పనిచేసి మన ప్రియతమ నేత వైయస్ జగన్మోహనెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించు కునేందుకు కృషిచేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారిలో ప్రధానంగా కోట పైడయ్య, కోట గోవిందా, కోట శివ, కోట దీన, బోనెల అప్పలస్వామి, బోనేల లక్ష్మి శివ, నాగమ్మ, బలరాం, కోట లక్ష్మి లతో పాటు వారికి చెందిన 20 కుటుంబాలు చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు ఎక్స్ జెడ్పిటీసీ అంబటి కృష్ణం నాయుడు, సర్పంచ్ బొంగు తిరుపతి రావు, సీనియర్ నాయకులు దానబాబు, స్టేట్ డైరెక్టర్ తిరుపతి రావు, గ్రామ సచివాలయం కన్వీనర్లు సిరికి శ్రీనివాసరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ స్పీడ్‌కు... ప్రత్యర్థులు బేజారు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం దేశం తీర్థం పుచ్చుకున్న పార్వతీపురం పట్టణం కొత్తవలస 8వవార్డ్ చెందిన గవరశనిత, బచ్చల పద్మాంబిక వైసీపి పార్టి నుండి టిడిపిలో చేరారు. వారి తోపాటు 300 కుటుంబాలు టిడిపిలో చేరారు. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర సమక్షంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి 300 కుటుంబాలు టిడిపిలో చేరారు.ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మిత్తివలసలో విజయ్ చంద్రకు జననీరాజనం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఎన్నికల ప్రచారానికి బలిజిపేట మండలం మిత్తి వలసకు విచ్చేసిన ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ్ చంద్రకు అశుంద స్వాగతం పలికిన ప్రజలు ఆశేష జనవాహిని మధ్య ఎన్నికల ప్రచారం విజయ్ చంద్ర నిర్వహించారు. మిత్తివలస గ్రామంలో విజయచంద్రకు తప్పెడుగుళ్ళు మేళతాలలతో కార్యకర్తలు అభిమానులు స్వాగతం పలికారు. మహిళలు విజయచంద్రకు హరతులు ఇచ్చి నీరజనాలు అందజేశారు. రాష్ట్రాన్ని రవాణాకాష్ఠం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని అంతమొందించి సువరిపాలన అందించే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని విజయ చంద్ర ఆశాభావం వ్యక్తం చేసారు. వై సి పి ని నమ్మితే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకు వచ్చింది. మన భూములకు మనకు హక్కు లేకుండా చేస్తారన్నారు. చంద్రబాబు అన్ని వర్గాలకు ఉపయోగపడే మేనిఫెస్టోని విడుదల చేసారన్నారు. కూటమి అభ్యర్థులు లను గెలిపిస్తే మన రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది. అన్నారు. ఈ కార్యక్రమం లో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రూ.2తో ఓటును ఛాలెంజ్ చేయొచ్చు!

ఓటు వేయడానికి వచ్చిన వ్యక్తిపై అనుమానం ఉంటే పోలింగ్ ఏజెంట్లు సవాల్ చేయొచ్చు. జాబితాలో ఉన్న పేరు, వయసుకు.. వాస్తవంగా వచ్చిన ఓటర్కు తేడా ఉంటే ప్రిసైడింగ్ అధికారికి రూ.2 చెల్లించి ఆ ఓటును ఛాలెంజ్ చేయొచ్చు. ఓటరు ఇంటి దగ్గర్లోని వ్యక్తులను సాక్షులుగా విచారిస్తారు. ఆ ఓటర్ బోగస్ అని తేలితే పోలీసులకు అతడిని అప్పగించి రూ.2ను ఏజెంట్ కు తిరిగిస్తారు. ఓటర్ సరైన వ్యక్తే అయితే ఆ రూ.2ను ప్రభుత్వానికి అప్పగిస్తారు.

కూటమి అధికారంలోకి వస్తేనే మన రాష్ట్ర అభివృద్ధి

లక్ష్మీదేవి పేట గడపగడప ప్రచారంలో కొణతాల

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలగాలన్న పేద బలహీన బడుగు వర్గాల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. తన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన కూటమి నేతలు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పటికే కొణతాల ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. కాగా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా లక్ష్మీదేవి పేటలో పర్యటించిన కొణతాలకు స్థానిక ప్రజలు సాదరంగా స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు పట్టారు. పూల వర్షం కురిపించారు. కార్యకర్తలు జై కొణతాల అంటూ నినాదాలు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లిన కొణతాల ప్రజలతో మమేకమై వారి సమస్యలను, కష్టనుఖాలను అడిగి తెలుసుకున్నారు. దారి పొడవునా కొణతాల అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా, కమలం పువ్వు గుర్తుపై ఓటేసి ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొణతాల విజ్ఞప్తి చేశారు.ఏపీ అభివృద్ధికి ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాలు పూర్తిగా నిర్వీర్యం అయి పోయాయని పేర్కొన్నారు.అధిక ధరలు, పన్నుల భారంతో ప్రజలు కృంగిపోతున్నారని తెలిపారు. నియంతృత్వ వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా

ఉన్నారన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా, ప్రజలకు మేలు జరగాలన్నా ఎన్డీఏ కూటమిని గెలిపించుకోవాలని కొణతాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి తమ అమూల్యమైన రెండు ఓట్లలో ఒక ఓటును గాజు గ్లాసు గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, మరొక ఓటును కమలం పువ్వు గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొణతాల ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యల అభిమానులు పాల్గొన్నారు.

విశాఖ ప్రజలను మరోసారి మోసం చేసిన మోడీ, బాబు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా కశింకోట మండలం రాజుపాలెం వద్ద ఎన్‌డిఎ కూటమి నిర్వహించిన ఎన్నికల సభలో దేశ ప్రధాని మోడీ, తెలుగుదేశం అధినేత చంద్రబాబు ప్రసంగంలో కనీసం ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కనీసం పెదవి విప్పకపోవడం అన్యాయం అని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె లోకనాథం అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయమై తమ వైఖరిని వెల్లడించకుండా ప్లాంటను ప్రైవేటీకరించే మోడీని భుజానెత్తుకొని మోస్తున్నట్లు మాట్లాడారు. అనకాపల్లి బిజెపి ఎంపి అభ్యర్థి నన్ను గెలిపిస్తే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపించేస్తానని, ప్రధాన మంత్రితో తనకు అత్యంత సాన్నిహిత్యం వుందని చెప్పుకున్న సిఎం రమేష్ విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మొద్దని మోడీతో ఎందుకు చెప్పించలేదని సిపిఎం ప్రశ్నిస్తుంది స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ పట్ల మోడీ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నది, లేనిది చంద్రబాబు ప్రకటించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది అన్నారు.

రాష్ట్రానికి సంబంధించి పోలవరానికి 15 వేల కోట్లు ఇచ్చానని చెప్పారు. అవన్నీ కాంట్రాక్టర్ల చేతుల్లోకి వెళ్ళాయి. అక్కడ నష్టపోయిన గిరిజనులకు ఏమీ ఇవ్వలేదు. పునరావాసం కోసం రూ.33 వేల కోట్లు అవసరం అయితే రూ.400 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అదవి భిడ్డలను గోదారిలో ముంచారు. దీనిపై రాష్ట్ర ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఉపసంహరణ ప్రకటన, సొంత గనులు కేటాయింపు వంటి ప్రాధాన్యత అంశాలను విస్మరించారు. విశాఖ రైల్వేజోన్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు దొంగనాటకాలాడుతున్నట్లు స్పష్టంగా అర్థమౌతుంది. జిల్లాలో ప్రధాన అంశాలేవి ప్రస్తావించకుండా విమర్శులకే పరిమితమయ్యారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, సిపిఎన్ రద్దు వంటి అశాలపై తన వైఖరిని వెల్లడిరచకుండా తప్పదాటు వైఖరిని ప్రదర్శించారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీకి గొంతుకోసింది టిడిపి అయితే వైసిపి వచ్చాక తాండవ, ఏటికొప్పాక ఫ్యాక్టరీలను మూసివేశారు. వీటికి ప్రధాన కారణం కేంద్రంలోని మోడీ ప్రభుత్వ విధానాలే. చెరుకు రైతులు గురించి మాట్లాడిన మోడీ ఆ రైతులకు జీవనాధరమైన షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణకై ప్రస్తావించక పోవడం రైతులను మోసగించడం తప్ప మరొకటి కాదు. పేదరికం, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించకుండా రామమందిరం నిర్మాణాన్ని విజయంగా చెప్పుకోవడం బాధ్యతా రహితంగా మాట్లాడడమే. రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని వాటిని అరికడతామని ఎన్నికల సభల్లో ప్రసంగించడమంటే మత విద్వేషాలను రెచ్చగొట్టి లబ్దిపొందడానికి బిజెపి పథకం ప్రకారం వ్యవహరిస్తుందని అర్థమౌతుంది. ప్రజలు అప్రమత్తమై బిజెపి అభ్యర్థి సిఎం రమేష్‌ను ఆ పార్టీకి మద్దతు ఇస్తున్న టిడిపి, జనసేన పార్టీలను, ఓడించడం ద్వారా దేశ ఐక్యతను, మత సామరస్యాన్ని కాపాడుకోగలం అన్నారు.

బుచ్చయ్యపేటలో వాలంటీర్ తో సహా 30 కుటుంబాలు వైసీపీకి రాజీనామా

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజక వర్గంలో . బుచ్చయ్యపేట మండలం బంగారు మెట్ట గ్రామంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి కేవిఎస్ఎస్ వర్మ చేతుల మీదుగా గ్రామ వాలంటరీగా పనిచేస్తున్న మీసాల మోహన్ తన అనుచరులుతో సహా 30 కుటుంబాలు టిడిపి పార్టీ కండువా కప్పుకున్నాయి. గత పంచాయతీ ఎన్నికలలో వైసిపి రెబల్ గా మీసాల మోహన్ రావు గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి అతి స్వల్ప ఓట్లతో ఓటమి పాలైనారు. కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, ఎంపీటీసీ ఎల్లపు జగ్గారావు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో వున్న పోలింగ్ కేంద్రాలలో పూర్తి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి జిల్లా అధికారులు, నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై మంగళవారం కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన కుర్చీలు, బల్లలు, విద్యుత్తు, తాగునీరు, ర్యాంపు, వీల్ ఛైర్, మరుగుదొడ్డి, పిడబ్ల్యు ఓటర్లకు సహాయకుడు విధిగా వుండాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు జనరేటరును, సీడకు టెంటు ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అదే విధంగా పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన వసతి, టీ, అల్పాహారం, భోజన సదుపాయాలు కల్పించాలన్నారు. పోలింగ్ ముందురోజు, పోలింగ్ రోజు, పోలింగ్ పూర్తయిన తరువాత సిబ్బంది తిరిగి వెళ్లే వరకు వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. బి.ఎల్.వో., అంగన్ వాడి, మధ్యాహ్న భోజన నిర్వాహకుల ద్వారా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఇతరుల జోక్యం వుండరాదని గుర్తించాలన్నారు. ఏర్పాట్లకు ముందుగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలన్నారు. వీటికి అవసరమైన ఖర్చు ఎన్నికల నిధుల నుండి ఖర్చు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో తగిన భద్రతతో పాటు అగ్నిమాపక పరికరాలు కుడా సిద్ధంగా వుండాలన్నారు. జిల్లాలో వస్న 340 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాటు వుండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, నోడల్ అధికారులు ఎస్.డి.సి.లు సుబ్బలక్ష్మి, కె.రామమణి,జఎస్ డబ్ల్యుఎస్ అధికారి మంజులవాణి, డి.ఎమ్.అండ్.హెచ్.వో డాక్టర్ ఎ.హేమంత్, సిపివో జి.రామారావు, డిఆర్ఓ పిడి శచీదేవి, డిఎస్ట కెవిఎల్ఎన్ మూర్తి, ఎపిఎమ్ఐపి డిడి జి.వి.లక్ష్మి, డిపివో ఆర్. శిరీషాణి, స్త్రీశక సంక్షేమశాఖ పిడి అనంతలక్ష్మి,మత్స్యశాఖ డిడి పి.ప్రసాద్, పశుసంవర్ధక శాఖ జె.డి. బి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించాలి

పార్వతీపురం/మక్కువ, (విశాఖ సమాచారమ్): క్షేత్ర స్థాయిలో ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. ఈమేరకు ఆయన మండలంలో మక్కువ,శంబర పిహెచ్ లలో మంగళవారం నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, శిశువులలో ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా వెంటనే హై రిస్క్ గా పరిగణించి తగు చికిత్స అందించి పర్యవేక్షించాలని అన్నారు. గ్రామాల్లో ఎవరికైనా జ్వర లక్షణాలు ఉండే జాపత్రం చేయక వెంటనే నిర్ధారణ పరీక్షలు జరిపి మలేరియా, డెంగ్యూగా గుర్తిస్తే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ప్రతీ బక్కరూ డ్రైడే పాటించేలా సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అయిదేళ్లలోపు పిల్లలో పుట్టుక,ఎదుగుదల లోపాలను గుర్తిస్తే జిల్లా కేంద్రంలో డిఈఐసి కి రిఫర్ చెయ్యాలన్నారు. రక్త హీనత,హైరిస్క్ గర్భిణీలను దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి చేర్చేందుకు తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని వినియోగించాలన్నారు. ఆశ కార్యకర్తలు వారి పరిధిలో గల గర్భిణీలు, బాలింతలు కిల్కారి వాయిస్ సందేశాన్ని వినేలా చూడాలన్నారు. సిబ్బంది అందుబాటులో ఉంటూ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, వైద్య ధికారులు డాక్టర్ జ.హరికృష్ణ, డా.కిరణ్ కుమార్, డా.నిఖిల,సిహెచ్ఓ శకుంతల, సూపర్వైజర్స్ విజయలక్ష్మి, రాజశేఖర్, డి.వి. రత్నం, సరస్వతి, ఏఎన్ఎం లు,ఎం ఎల్ హెచ్ పి లు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై వుంది

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): :చొక్కాపువానివలస & పిట్టవలస గ్రామాలలో వైసీపీ ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయమని అభ్యర్థించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు 2024 సాధారణ ఎన్నికల ప్రచారంలో బాగంగా పార్వతీపురం నియోజక వర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు సారధ్యంలో జెట్ స్పీడ్ వేగంతో దూసుకుపోతున్న ప్రచారంతో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించి మళ్లీ భారీ విజయం సాధించే దిశగా దూసుకుపోతోంది. ఈ రోజు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మండలం సంఘంవలస పంచాయితీ పరిధిలో గల చొక్కాపువానివలస,పిట్టవలస గ్రామాలలో వైసీపీ ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించేందుకు విచ్చేసిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు కి అపూర్వ స్వాగతం పలికి దీపంచడం జరిగినది. గ్రామాల ప్రజలతో ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రజలందరికీ మేలు చేసిన ఏకైక నాయకుడు వైయస్ జగన్మోహనెడ్డి ని మీరంతా దీవించి మన సంక్షేమ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై కలదు అని కావున మీరంతా కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్నను ఆశీర్వదించాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, స్థానిక సర్పంచ బడే (రారాజు), ఎక్స్ సర్పంచ్ గంట రామకృష్ణ, ఎంపీటీసీ బడే రామారావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మంచినీటి సరఫరాకు అంతరాయం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మంచినీటి పనరులైన సోమదేవపల్లిలో నీటిని సరఫరా చేసే మోటార్ పంపులు విద్యుత్ సరఫరానకు అంతరాయం జరిగినందున బుధవారం నాడు యలమంచిలి మున్సిపాలిటీలో పరిధిలో గల 4 నుంచి 8 వార్డులు అలాగే 11,12,13,14,25 వార్డులకు నీటి సరఫరా జరగదని మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ప్రభాకర్ రావు తెలిపారు.పై వార్డులకు ట్యాంకర్ద్వారా మంచి నీటి సరఫరా చేయనున్నామని యలమంచిలి పురప్రజలు గమనించమని కోరారు.

జీ మాడుగుల వారాపు సంతలో ఎన్డీయే కూటమి భారీ ర్యాలీ

పాడేరు, (విశాఖ సమాచారమ్): బీజేపీ టీడీపి జనసేన కార్యకర్తలు తో భారీ ర్యాలీ నిర్వహించారు.సైకో పోవాలి ఎన్డీఏ కూటమి రావాలి ,బాబు కావాలంటే కూటమి రావాలి సైకిల్ గుర్తుకు ,కమలం గుర్తుకు ఓటు వేయాలని భారీ ర్యాలీ లో నినాదాలు తో వారపు సంతలో దద్దరిల్లిన సంత అంతా పసుపు మయం అయ్యింది.

ఈ సందర్భంగా టీడీపీ మాజీ ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని పంచాయతీ నిధులు సైతం జగన్మోహన్ రెడ్డి దోచుకున్నారని,వైసీపీ అరాచక పాలన మే 13 ఎన్నికల్లో వైసీపీ వ్యతిరేకంగా సైకిల్ పాడేరు అసెంబ్లీ జి మాడుగుల వారాపు సంతలో భారీ ర్యాలీలో జి మాడుగుల వారపు సంతలో హోరెత్తిన ఎన్డీయే కూటమి ప్రచారం బీజేపీ టీడీపి జనసేన కార్యకర్తలతో భారీ ర్యాలీ చేశారు. సైకో పోవాలి ఎన్డీఏ కూటమి రావాలి ,బాబు కావాలంటే కూటమి రావాలి సైకిల్ గుర్తుకు ,కమలం గుర్తుకు ఓటు వేయాలని భారీ ర్యాలీ లో నినాదాలు తో వారపు సంతలో దద్దరిల్లిన సంత అంతా పసుపు మయం అయ్యింది.

ఈ సందర్భంగా టీడీపీ మాజీ ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని పంచాయతీ నిధులు సైతం జగన్మోహన్ రెడ్డి దోచుకున్నారని,వైసీపీ అరాచక పాలన మే 13 ఎన్నికల్లో వైసీపీ వ్యతిరేకంగా సైకిల్ గుర్తుకు, అసెంబ్లీకి పార్లమెంటు అభ్యర్థి కొత్తపల్లి గీత బీజేపీ గుర్తుకు కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా పాడేరు అసెంబ్లీ కూటమి అభ్యర్థిని గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో 5 ఏళ్ల పాలన చూసారు,చంద్రబాబు అధికారంలోకి వస్తే మహిళలు కు ఉచితంగా బస్సు సౌకర్యం, ప్రతి మహిళ కూ నెలకు 1500 రూ చొప్పున 18,000 వేల రూపాయలు ఇస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులు 15,000 రూ ఎంతమంది ఉన్నా ఇవ్వనుందని, రైతులు కు 20,000 వేల రూపాయలు ఇవ్వనుందని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే ఈ ఎన్నికల్లో చంద్రబాబు, నరేంద్ర మోడీ, పవన్ కళ్యాణ్ ఉమ్మడి ఎన్డీయే కూటమి బలపరిచిన నన్ను అసెంబ్లీ కి పంపాలని .అదేవిధంగా పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత బీజేపీ కి కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ లో చేరారు,ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ టీడీపీ పరిశీలికులు రాజమండ్రి నారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిల్లు రమేష్ నైయుడు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొత్రా నాగరాజు, టీడీపీ యువనేత చిట్టిబాబు, టీడీపి దారెల సర్పంచ్ పాండు రంగ స్వామి, జి మాడుగుల టీడీపి మండల అధ్యక్షుడు, బీజేపీ వైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక,బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు సుబ్బారావు, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు లకే స్వతి ,జనసేన నాయకురాలు కితలంగి పద్మ, జనసేన మండల అధ్యక్షుడు తదితరులు అధిక సంఖ్యలో టీడీపి, జనసేన ,బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపి అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఏపీ అభివృద్ధి టిడిపి అధినేత చంద్రబాబు తోనే సాధ్యం అని విశాఖ తూర్పు టిడిపి సీనియర్ నాయకుడు కంచర్ల అచ్యుతరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 12వ వార్డులోనో అరిలోవ నెహ్రూ నగర్, దుర్గ నగర్ ,లీల సుందర్ నగర్, దుర్గ బజార్ పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన సుమారు 500 మంది గ్రామ పెద్దలతో మంగళహారతులు స్వాగతం పలికారు.

ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ముఖ్యమంత్రి పీఠం పై చంద్రబాబు కూర్చోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని..ఆయన ముఖ్య మంత్రి అయితేనే నిరుద్యోగ సమస్య నిర్మూలనతో పాటుగా రాష్ట్ర అభివృద్ధి. తల్లి లేని రాష్ట్రం తయారైన రాష్ట్రానికి రాజధానిని ఇస్తారని దాంతోపాటు గతంలో దీపం పథకం ప్రవేశపెట్టిన చంద్రబాబు నాయుడు మరల ఆ దీపం పథకాన్ని ప్రవేశ పెడుతూ ఆ పథకం ద్వారా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇవ్వడానికి మహిళలు పట్ల చంద్రబాబు కు ఉన్న అభిమానంతో రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లిన ఉచిత బస్ సర్వీస్ పథకాన్ని, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి పథకాన్ని అందించేందుకు దాంతోపాటు రెండువందల పెన్షన్ ను రెండువేల రూపాయలు చేసిన.చంద్రబాబు నాయుడు మరల ఇవ్వుడు 3వేలు ఉన్న పెన్షన్ ను 4వేలుకు పెంచుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే కాకుండా ఉద్యోగం వచ్చేంతవరకు నిరుద్యోగ భృతిని నెలకు 4వేలు రూపాయలు, 45ఏళ్ల మహిళలకు నెలకు 1500 రూపాయలు భృతిని ఇస్తూ చంద్రబాబు కంకణం కట్టుకున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో పేదలకు కొంత మేలు జరిగిన అభివృద్ధి విషయంలో రాష్ట్రం వెనకపడిపోయిందన్నారు. అలానే ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడిందని పరిశ్రమలు రాకపోవడంతో ఎంతోమంది కార్మికులు రోడ్డున పడ్డారన్నారు.

అమ్మఒడి కుటుంబం లో ఎంతమంది ఉంటే ఒక్క చాన్స్ అంటూ ఊరూరా తిరిగి అందరిని నమ్మించి ప్రజలకు తీరని అన్యాయం చేసారన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఎస్సి కార్పొరేషన్ కార్యదర్శి పారిపల్లి రామారావు, ఉపకార చారిటబుల్ ట్రస్ట్ ఇంచార్జి సుదీర్, నెహ్రూ నగర్ అధ్యక్షుడు పొట్టి అప్పారావు, ఎర్రి దుర్గ నగర్ ప్రెసిడెంట్ ,లీల సుందర్ నగర్ ప్రెసిడెంట్ సన్యాసిరావు, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులతో పాటు,శివాలయం కమిటీ మెంబర్ బాషా, టీడీపీ నేతలు గాడి సత్యం, యువనేత చిన్న, 13వార్డు రాజు ఉమ్మడి పార్టీ నేతలు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కు అనూహ్య స్పందన

అరకు, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ లో భాగంగా ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఉద్యోగుల ఓటింగ్ కు అనూహ్య స్పందన వచ్చింది. మూడవ రోజు 842 మంది ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను సద్వినియోగం చేసుకున్నారని అరకు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ తెలియజేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగు ప్రక్రియను రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీఓ స్వయంగా దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు. సోమవారం స్థానిక కంటభౌంసుగడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో 842 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లోపాల్గొన్నారు.ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను నిర్వహించారు. అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన 753 మంది,పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి 30 మంది,ఇతర జిల్లాల నుంచి 59 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ లో ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. ఈనెల 8వ తేదీ వరకు అరకు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల విధులు నిర్వర్తించే ఇతర జిల్లాల కు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేకంగా బ్యాలెట్ ఓటింగ్ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఎనిమిదవ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఉదయం 9.00 గంటలకు ప్రారంభించి సాయంత్రం 5.00 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రంపచోడవరం, పాడేరు, అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వర రావు, ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

15వ తేదీ నుంచి రామనారాయణంలో ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీరామనారాయణం లో ఈనెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మూడు రోజులు పాటు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంట గంట వరకు ప్రముఖ రచయిత తవాస్మి, మనస్వి మరియు తపస్వి, బెంగళూరుకి చెందిన శ్రీరామ చక్రధర్ చే ఉచిత శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని ఎన్సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ పేర్కొన్నారు .10 సంవత్సరాల వయసు దాటిన వారందరూ ఈ శిబిరంలో పాల్గొనడానికి అర్హులేనని విలువలతో కూడిన విద్యను అందించే మార్గాన్ని అన్వేషిస్తూనే ఉన్న మన ఈ ప్రయత్నంలో పిల్లలకు, పెద్దలకు ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదగటానికి అవసరమయ్యే వ్యక్తిత్వ వికాసపు సూత్రాలను శ్రీరామనారాయణం ద్వారా అందించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. మూడు రోజులు పాటు జరిగే వ్యక్తిత్వ వికాసం శిక్షణ శిబిరంలో పాల్గొని గెలిచినవారు 9347017144, 8919767705 సెల్ నెంబర్లకు ఫోన్ చేయడం ద్వారా ఈనెల 12వ తేదీ లోపు పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు .ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనేందుకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల ఎన్సీఎస్ మల్టీప్లెక్స్ నుండి ఉదయం గం. 09:30 వి. లకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.శిక్షణ శిబిరంలో పాల్గొన్న వారికి మధ్యాహ్నం భోజన ప్రసాద సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని కాబట్టి అందరూ ఈ అవకాశం సద్వి నియోగం చేసుకోవలసిన కోరారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 94937 77390, 7382585777. Arilova : 90149 11305 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676